RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 202 ఆదివారం, నవంబర్ 30 2025 ,  పేజీలు - 8  వెల : 3/-




# ప్రపంచ దేశాలతో పోటీపడుతున్నాం



**హైదరాబాద్, నవంబర్ 29:** విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు తయారు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి, భవిష్యత్ అవసరాల కోసం సన్నద్ధతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. స్పష్టమైన అవగాహనతో విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నామని అన్నారు. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరాలని తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సీఎం, కేబినెట్ సహచరులు కలిసి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరడానికి పెట్టుబడులు రావాలని, రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని వెల్లడించారు. ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందితేనే ఆశించిన స్థాయిలో ఎకానమీ ఉంటుందని, పదేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని వివరించారు.ఏటా 10 శాతం పవర్ గ్రోత్ : 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నామని, ఎనర్జీ వినియోగంలో భారత్ ఆరో స్థానంలో ఉందని గుర్తు చేశారు. 2014లో పవర్ డిమాండ్‌లో 6,755 మెగావాట్లు ఉండేదన్న ఆయన 2025లో 18,138 మెగావాట్లకు పెరిగిందని తెలిపారు. 2034 నాటికి 39,229 మెగావాట్లకు పెరుగుతుందని, 2025 నుంచి ప్రతి ఏటా 8.50 శాతం పెరుగుతుందని, 2047 నాటికి ప్రతి ఏటా 10 శాతం పవర్ గ్రోత్ అవసరం ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్ గ్లోబల్ హబ్‌కు మారబోతోంది : విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌కు మారబోతోందని, 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని అన్నారు. విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెరగాలని సూచించారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి 24,760 మెగావాట్లని, విద్యుత్ స్టోరేజ్‌పై ఇప్పటి వరకు ఎలాంటి ప్రణాళికలు చేయలేదని, అవసరాలకు తగ్గట్టుగా ఎనర్జీ స్టోరేజ్‌కు ప్రణాళిక లేదని వివరించారు.విద్యుత్ ఉత్పత్తిపై భారం : విద్యుత్‌ను బ్యాటరీ స్టోరేజ్, పంప్‌డ్ స్టోరేజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్రంలో 12 ప్రాంతాల్లో పంప్‌డ్ స్టోరేజ్ పాయింట్లకు అవకాశం ఉందని తెలిపారు. పంప్‌డ్ స్టోరేజ్‌కు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రమని, ఏపీలో ఒక్క ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రాష్ట్రానికి కావాల్సిన వాటర్, ఎనర్జీ పుష్కలంగా ఉన్నాయని, ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్? రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ముందుకెళ్తోందని తెలిపారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ వద్ద ఎక్కడా బొగ్గు గనులు లేవని, వందల కిలోమీటర్ల నుంచి బొగ్గు తీసుకురావాల్సి వస్తోందని, విద్యుత్ ఉత్పత్తిపై భారం పడుతోందని అన్నారు. ప్రభుత్వం బొగ్గు గనుల వద్దనే థర్మల్ ప్రాజెక్ట్‌ను నిర్మించాలని చూస్తుందని, ఎన్టీపీసీ, జెన్‌కో ఎవరు తక్కువ ధరకు నిర్మిస్తే వారికే ఇస్తామని, గత ప్రభుత్వం మాదిరిగానే కొనసాగుతుందని అనుకుంటున్నారని, అది తప్పని వివరించారు.

# నేను ఇలానే మాట్లాడుతా ఏం చేసుకుంటారో చేసుకోండి



**హైదరాబాద్, నవంబర్ 29:** కొందరు మూరులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారుకేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు.ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులా ంల కొంత కాలమే... వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు



**కాజీపేట :** కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రైల్వేకోచ్‌ల తయారీ యూనిట్ కల సాకారం కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. షెడ్యూల్ ప్రకారమే పనులు పూర్తవుతున్నాయని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఆధునిక పద్ధతిలో నిర్మాణాలు జరుగుతున్నాయని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీలు పూర్తి చేస్తున్నామని వివరించారు. వరంగల్‌లో పర్యటించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు.కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణ : పీఎం మిత్ర పథకం కింద టెక్స్‌టైల్ పార్క్ చేపడుతున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వరంగల్ విమానాశ్రయం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూమి అప్పగిస్తే త్వరగా నిర్మాణం జరుగుతుందని అన్నారు. వరంగల్ నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని నిర్ణయించామని, కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయని, కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీలు పూర్తి చేస్తున్నాం : కిషన్ రెడి పత్తి కొనుగోలు కేంద్రాలు పెంచాలి : అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు అయ్యాయని, హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చిందని చెప్పారు. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. కబ్జాలకు గురవుతున్న వరంగల్ ఖిల్లా భూములను రక్షించాలని కోరారు. పత్తి కొనుగోళ్లపై సీసీఐ అధికారులతో చర్చించామని, గత సంవత్సరం 41 లక్షల పత్తి బేళ్లను సీసీఐ కొనుగోలు చేసిందని, గత సంవత్సరం కంటే ఈసారి పత్తి కొనుగోలు కేంద్రాలను పెంచామని, పత్తి కొనుగోలు కేంద్రాలు 113 నుంచి 127కు పెంచామని ఆయన వివరించారు.

## పంచాయతీ ఎన్నికలు

**- ముగిసిన తొలివిడత నామినేషన్ల గడువు**



**హైదరాబాద్ :** పంచాయతీ ఎన్నికలు మొదటి దశకు సంబంధించి నామినేషన్ల గడువు ఇవాళ సాయంత్రం ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్లు స్వీకరించారు. ఆదివా రం నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారు. సోమవారం అప్పీళ్ల స్వీకరణ, వచ్చే నెల 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుంది. వచ్చే నెల 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుంది. అదే రోజు పోటీలో అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తారు. డిసె ంబర్ 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచిఎన్నికఉంటుందనిఅధికారులు తెలిపారు.

# రైతన్నల్లారా సమస్యలన్నీ పరిష్కరిస్తాం



**అమరావతి, నవంబర్ 29:** రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం నాడు మీడియాతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని.. కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారని తెలిపారు.రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని.. అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు.రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అని స్పష్టం చేశారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం చేసే దిశగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# భూములు అమ్ముకునేందుకు ప్లాన్ చేశారు



**సిద్దిపేట, నవంబరు29 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్లోబల్ సమ్మిట్ పెట్టీ భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని ఆరోపణలు చేశారు .శనివారం సిద్దిపేట వేదికగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు హరీశ్‌రావు. కేసీఆర్ పోరాడారు.'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర?ంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. తెలంగాణ రావడంతోనే మన రాష్ట్రం పచ్చని మాగాణిగా మారి పంటలు పండుతున్నాయి. రాష్ట్రం ఉన్నంత కాలం కేసీఆర్ పోరాట చరిత్ర ఉంటుంది' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో (శనివారం) దీక్ష దివస్ జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు నాయకులు. అంతకుముందు దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఉద్యమ స్ఫూర్తి పైలాన్‌ను తిరిగి ఆవిష్కరించారు.

# పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలక బిల్లులు



**న్యూఢిల్లీ:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి.పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది.

# ఖర్గేను కలిసిన రాహుల్ బిహార్ నేతలు హాజరు



**న్యూఢిల్లీ:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ శనివారంనాడు కలుసుకున్నారు. ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరాజయంపై ఈ సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది. బిహార్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కృష్ణ అల్లావరు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ రామ్, అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.బిహార్‌లో పార్టీ పరాజయంపై ఇటీవల కూడా ఇందిరాభవన్‌లో ఖర్గే, రాహుల్ గాంధీ సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ పరాజయానికి దారితీసిన పరిస్థితులపై ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఎన్డీయే రూ.10,000 ఇన్సెంటివ్ స్కీమ్‌ను ప్రకటించడం, బిహార్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు, టిక్కెట్ల పంపిణీలో జరిగిన జాప్యం వంటివి ఎన్నికల్లో పార్టీ పరాజయానికి కొన్ని కారణాలుగా అభ్యర్థులు అధిష్ఠానానికి విన్నవించినట్టు తెలుస్తోంది.బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ 'మహాగఠ్‌బంధన్'లో భాగంగా 61 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టింది. అయితే కేవలం 6 సీట్లలోనే గెలుపొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి రెండంకెల స్థాయి సీట్లు కూడా సంపాదించుకోలేక పోయింది. నాటి ఎన్నికల్లో 75 సీట్లు గెలిచిన మహాకూటమి భాగస్వామి పార్టీ ఆర్జేడీ సైతం ఈసారి కేవలం 25 స్థానాల్లోనే గెలిచింది. దీంతో మహాగఠ్‌బంధన్ కేవలం 35 సీట్లకే పరిమితమైంది.

## మనోహరబాద్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఇమాంపూర్ చంద్రశేఖర్ గౌడ్



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరబాద్ మండల బీఅర్ఎస్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఇమాంపూర్ శేఖర్ గౌడ్ ను శనివారం నాడు గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడేవారికి అండగా ఉంటామని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటే విదంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఇమాంపుర్ చంద్రశేఖర్ గౌడ్ ని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అర్జున్, బిక్షపతి, రేణుకుమార్, ఉదయ్ రంజాన్ గౌడ్,నూకల వెంకటేష్ యాదవ్, మాధవ రెడ్డి వెంకటేశ్వర్లు, సాయి కుమార్, లక్ష్మణ్ యాదవ్ బారి ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారానికి ప్రతి నిత్యం ప్రజల మధ్య కాంగ్రెస్ కప్పర సాయి కిరణ్ గౌడ్





మల్లాపూర్ డివిజన్ లో ని ఓల్డ్ మల్లాపూర్ లో డ్రైనేజ్ పొంగి పోర్లడం తో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు ఈ సమస్య పరిష్కారం కొరకు పైప్ లైన్ సైజ్ పెంచాలని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ జి హెచ్ ఎం సి ఈ ఈ నాగేందర్ డి ఈ రూప ఏ ఈ స్రవంతి తో సందర్శించడం జరిగింది. ఈ సమస్య వెంటనే పరిష్కరిస్థామని స్థానికులకు అధికారులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ కు జవహర నాగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**- తెలంగాణ సాధకుడు,తెలంగాణ ప్రధాత, మన తెలంగాణ పిత కేసీఆర్.. జవహర్ నాగర్ బిఆర్ఎస్ నాయకులు..**





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా జవహర్ నాగర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్దా సంఖ్యలో దీక్షా దివస్ కార్యక్రమనికి ముందు జవహర్ నాగర్ మున్సిపాలిటీ లో దీక్షా దివస్ నూ అనుసరిస్తూ కేసీఆర్ దీక్షా పటిమను, ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ తెలంగాణ సాధన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. మానవ మనుగడ ఉన్నన్ని రోజులు కేసీఆర్ ప్రతికుంటాడు అని నాగారం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. కేసీఆర్ ను తెలంగాణ జాతిపిత గా కొనియాడారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మన నీళ్ళు, నిధులు, నియమకాలు పొందుతున్నారు అంటే అది కేవలం కేసీఆర్ పోరాట ఫలితమే అని జవహర్ నాగర్ బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంబీపూర్ రాజు అధ్యక్షతన గండి మైసమ్మ మున్సిపాలిటీ లో జరిగినా దీక్షా దివస్ కార్యక్రమం లో మేడ్చల్ శాసన సభ సభ్యులు మాజీ మంత్రి మల్లారెడ్డి హాజరై దీక్షా దివస్ కార్యక్రమం లో రక్తా దాన కార్యక్రమన్నీ దగ్గరుండి పర్యవేక్షించారు. కేసీఆర్ ఉద్యమ, పోరాట ఘట్టాలను మల్లారెడ్డి గుర్తుచేశారు.దీక్షా దివస్ కార్యక్రమనికి బారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టీఎస్ లా న్యూస్ ను ఆశ్రయించండి, ప్రజా సమస్యలు పరిష్కరించుకోండి- సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ విష్ణువర్ధన్ రెడ్డి

**- ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పల్లె పల్లెకు టీఎస్ లా న్యూస్ - న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.**

**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్**

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ విష్ణువర్ధన్ రెడ్డి గారిని కలిసిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మరియు మెదక్ జిల్లా టీఎస్ లా న్యూస్ జిల్లా సిబ్బంది. ఇట్టి తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రిటైర్డ్ జడ్జెస్, సీనియర్ న్యాయవాదులు మరియు మేధావి వర్గాల ఆలోచన విధానంతో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు పల్లె పల్లె కు టీఎస్ లా న్యూస్ వస్తుందని కొనియాడారు ఇట్టి సేవలను ప్రజలు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని సమస్యలు లేని ప్రాంతాలుగా, అభివృద్ధి చెందిన గ్రామాలుగా చరిత్రలో నిలిచే విధంగా ముందుకు సాగాలని తెలంగాణ ప్రజలకు పేరుపేరునా



విజ్ఞప్తి చేస్తూ న్యాయ వ్యవస్థను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని కొనియాడారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం టీఎస్ లా న్యూస్ సేవలను ప్రజలు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని అందుకు గాను ప్రజా సమస్యలను ఎప్పటికప్పు డు పరిష్కరించే విధంగా న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మెదక్ జిల్లా టీఎస్ లా న్యూస్ చీఫ్ అడ్వైజర్ బీఎస్పీ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు నగులూరి స్వామి దాస్ మెదక్ జిల్లా టీఎస్ లా న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, హవేలీ ఘన్పూర్ మండల్ రిపోర్టర్ సందీప్ గౌడ్, రిపోర్టర్ కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల ఖర్చుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతా తప్పనిసరి

**- టీఎస్ఈసి తాజా సర్క్యులర్**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టిజిఎస్ఇసి) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను పారదర్శకంగా నిర్వహించేందుకు కీలక సూచనలు జారీ చేసింది. సర్క్యులర్ సంఖ్య 1121/టిఎస్ఈసి%-%యుఎల్బి/2025 ప్రకారం. ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చుల కోసం ఒక ప్రత్యేక బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తెరవాల్సి ఉంటుంది. 2018లో జారీ చేసిన పాత మార్గదర్శకాల ప్రకారం, నామినేషన్ దాఖలు చేయడానికి ఒక రోజు ముందు కొత్త ఖాతా తెరచి, అకౌంట్ నంబర్ను రిటర్నింగ్ ఆఫీసర్కు రాతపూర్వకంగా అందించాల్సి ఉండేది. అయితే, ఇప్పుడు కొత్త ఖాతా తెరవడం కొంత కాలం పట్టే అవకాశం ఉండటంతో, అభ్యర్థులకు సౌలభ్యం కల్పిస్తూ ఎన్నికల సంఘం తాజా మార్పులు చేసింది. కొత్త సడలింపు ఇలా ఉంది .ప్రత్యేకంగా కొత్త కరెంట్ అకౌంట్ను అదే బ్రాంచ్లో ఓపెన్ చేసుకోవచ్చు. అవసరమైతే మరో ఏ బ్యాంకు బ్రాంచ్లో అయినా కొత్త ఖాతా తెరవవచ్చు" అని సర్క్యులర్లో పేర్కొంది. ఈ సూచనలను గ్రామ పంచాయతీల రిటర్నింగ్ ఆఫీసర్లు, అభ్యర్థులందరికీ తప్పనిసరిగా తెలియజేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

# దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసిన నాయకులు

**- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపు నవంబర్ 29**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** దీక్షా దివస్ సందర్భంగా శంకర్ పల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలు మండల, మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ నాయకులు పార్టీ జెండాను శనివారం ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 29 తేదీ తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రాత్మక దినమన్నారు. ఉద్యమ సారథి, మన నాయకులు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ చచ్చుడు అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న రోజు నవంబర్ 29 అని అన్నారు. ఈ దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపుగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ దీక్ష కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్ర ప్రకటన వచ్చేలా చేసిందని తెలిపారు. దీక్షా దివస్ అనేది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన రోజు అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ సాధన కోసం పుట్టి, సాధించుకున్న తర్వాత తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపింది కేసీఆర్ అని వారు కొనియాడారు. ఉద్యమ స్ఫూర్తిని గుండెల్లో నిలుపుకొని ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు. మన మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు జి. గోవర్ధన్ రెడ్డి, శంకర్ పల్లి పిఎసిఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ డి. గోవర్ధన్ రెడ్డి, శంకర్ పల్లి




వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, మాజీ వైస్ చైర్మన్ బిసోళ్ళ శ్రీధర్, మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మన్నె లింగం ముదిరాజ్, మహారాజ్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ దోసాడ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్శి బాలకృష్ణ, జొన్నాడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

**- రూ.కోటి 80 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**

**- కాలనీవాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి**





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని స్వరూప్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. స్వరూప్ నగర్ సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.కోటి 80 లక్షలనిధులు మంజూ రు చేయించి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు .కార్యక్ర మంలో స్వరూప్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మరియు ఆనంద్ ప్రభు ,జ్ఞానేశ్వర్ ,హనుమంత్ పూజారి ,పిసటి అంజి రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి,సంతోష్,అమర్, వెంకటేశ్వర్,వెంకటేష్,సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సోలీస్ ఐ హాస్పిటల్ రామాంజనేయులు కు వైశ్యా రత్నా అవార్డ్

**- ముఖ్య అతిథిలుగా, ఎన్ వి రమణ, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఆవోపా వారి వైశ్య రత్న అవార్డు గ్రహీత, ప్రపంచ వ్యాప్తంగా వేల మందికి ఉపాధి కల్పిస్తున్న ,ఇంకా ఎన్నో బిరుదులు ,అవార్డులు స్వీకరించిన నందనంపాటి రామాంజనేయులు (రాము) తొమ్మిది సంవత్సరాల క్రితం హైదరాబాద్ ఈ సి ఐ ఎల్ లో సోలిస్ ఐ హాస్పిటల్ ప్రారంభించిమంచి పేరు తెచ్చిరు. ఈ తొమ్మిది సంవత్సరాలలో మరో మూడు సోలిస్ ఐ హాస్పిటల్స్ హైదరాబాద్ లో ప్రారంభించి మంచి పేరు పొందారు.ఈ సంవత్సరం ది టైమ్స్ ఆఫ్ ఇండియా వారి ఐ హాస్పిటల్స్ కేటగిరి లో భారత దేశం లో 4వ పొజిషన్ ,ఏ పి %ఒ%తెలంగాణ లో రెండవ పొజిషన్ అవార్డులను పొందినారు. ఈ అవార్డ్స్ ని సుప్రీమ్ కోర్ట్ మాజీ ప్రధాన న్యాయ మూర్తి ఎన్ వి రమణ ,తెలంగాణ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుచేతులుమీదగా అవార్డ్స్ తీసుకొన్నారు.ఈ సందర్భంగా రాముఈసిఐఎల్ లో సోలీస్ హాస్పిటల్ లో సిబ్బందితో కలిసి అవార్డు సెలబ్రేషన్ జరుపుకు న్నారు. ఈ సెలబ్రేషన్ లో ముఖ్యఅతిథిలుగా ప్రముఖ ఆడిటర్ శివరామకృష్ణ, మాజీ కార్పొరేటర్ రామారావు, విజయేంద్ర రెడ్డి మహేష్, భాస్కర్, మోహన్, సుబ్బారావు నీరజ ఉమా, విజయలక్ష్మి, గుంటూరుఉమా, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు..





# దీక్షా దివస్ కార్యక్రమం లో ఎమ్మెల్యలు,లక్ష్మారెడ్డి, చామకూర మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి

**- రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి.. కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమంలో మేడ్చల్ శాసన సభ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి %ఒ% ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మరియు,ఎమ్మెల్యేలు,బండారి లక్ష్మారెడ్డి , మర్రి రాజశేఖర్ రెడ్డి ,ఎమ్మెల్సీ నవీన్ రావు, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మరియు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పెద్దా ఎత్తున ఈ దీక్షా దివస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నవంబర్ 29 రోజు అంటేనే తెలంగాణ చరిత్రను మలుపుతిప్పిన రోజు తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు నేడు!తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భం.ఇన్నేళ్ళు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా నా ముందు కదలాడుతూనే ఉన్నాయి. కేసీఆర్ గారి చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైంది. అని లక్ష్మారెడ్డి అన్నారు.కోట్లాది మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు.. కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు సిద్ధమైన రోజు.తెలంగాణ జాతిపిత, ఉద్యమ నేత కేసీఆర్ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ. యావత్ ప్రజానీకాన్ని జాగృతం చేస్తూ.. నిర్వహించిన ఈ 'దీక్షా దివస్' లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

**- బ్యాంకు అకౌంట్ల బుక్కులు డిసెంబర్ 5వ తేదీ వరకు ఇవ్వవచ్చు**
**- ఎంపీడీవో వెంకయ్య గౌడ్**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** నేటి నుండి శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో నామినేషన్లు స్వీకరించబడతాయని స్థానిక ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. శనివారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారితో పాటు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు కొత్తవి తెరిచి డిసెంబర్ 5వ తేదీ వరకు ఇవ్వవచ్చని చెప్పారు. పోస్ట్ ఆఫీస్, గ్రామీణ కో–ఆపరేటివ్ బ్యాంకుల్లో కూడా పోటీ చేసే నాయకులు ఖాతాలు తెరవవచ్చని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రం నేడు తహసిల్ ఆఫీసులో ఇవ్వాలని అన్నారు. ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ బాధ్యత క్లస్టర్ రిటర్నింగ్ ఆఫీసర్, గ్రామపంచాయతీ సెక్రటరీ లదే అన్నారు. ఈ కార్య( కమంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్ సురేందర్, సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎం పి ఓ గిరిరాజు, సూపరిండెంట్ గోపాలకృష్ణ, ఆర్వో, ఏ ఆర్ ఓ, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మేడ్చల్ అధ్యక్షులు బుద్ధి శీనన్న సూచన మేరకు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ ని కల్పిస్తానని కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పి బిసి ఓట్లతోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో గెలిచింది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి బీసీలకు 46 జీవో తెచ్చి 23% శాతం బీసీలకు రిజర్వేషన్ మించకుండా బీసీలకు మోసం చేసింది. బీసీలను రాజకీయంగా, విద్య,ఉద్యోగ,పరంగా మోసం చేస్తూ 23 శాతాన్ని అని చెప్పి ఇంకా దిగజారుతూ 17 శాతాన్ని ఇచ్చి బీసీలకు తీరని ద్రోహంచేసినా రేవంత్ రెడ్డి కాంగ్రెస్పార్టీ నీ బీసీలు పాతాళ లోకానికి తొక్కి వెయ్యక తప్పదు దాదాపు 3,000 మంది బిసి బిడ్డలను,నాయకులను రాజకీయంగా పదవులకు దూరం చేసింది.కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ బీసీల ఓట్లుతో గెలిచి పదవులు అనుభవించుకుంటా బీసీలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్.ఈ కార్యక్రమంలో రంగుల శంకర్ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి, బిజెపి ఓబీసీ మోర్చా,రాష్ట్ర బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా,మేడ్చల్ రూరల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, జవహర్ నగర్ తూర్పు శాఖ అధ్యక్షులు కర్లపూడి జోగారావు, జవహర్ నగర్ పశ్చిమ శాఖ ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ మరియు ముచ్చర్ల యాదగిరి, జవహర్ నగర్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్, జవహర్ నగర్ పశ్చిమ శాఖ క్యాషియర్ కోమాకుల రాజు, రాకేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, జోహార్ నగర్ తూర్పు శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మ యాదగిరి, శ్రీధర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

# దీక్షా దివస్ కు జవహర నాగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**- తెలంగాణ సాధకుడు,తెలంగాణ ప్రధాత, మన తెలంగాణ పిత కేసీఆర్.. జవహర్ నాగర్ బిఆర్ఎస్ నాయకులు**










**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా జవహర్ నాగర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్దా సంఖ్యలో దీక్షా దివస్ కార్యక్రమనికి ముందు జవహర్ నాగర్ మున్సిపాలిటీ లో దీక్షా దివస్ నూ అనుసరిస్తూ కేసీఆర్ దీక్షా పటిమను, ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ తెలంగాణ సాధన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. మానవ మనుగడ ఉన్నన్ని రోజులు కేసీఆర్ ప్రతికుంటాడు అని నాగారం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. కేసీఆర్ ను తెలంగాణ జాతిపిత గా కొనియాడారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మన నీళ్ళు, నిధులు, నియమకాలు పొందుతున్నారు అంటే అది కేవలం కేసీఆర్ పోరాట ఫలితమే అని జవహర్ నాగర్ బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంబీపూర్ రాజు అధ్యక్షతన గండి మైసమ్మ మున్సిపాలిటీ లో జరిగినా దీక్షా దివస్ కార్యక్రమం లో మేడ్చల్ శాసన సభ సభ్యులు మాజీ మంత్రి మల్లారెడ్డి హాజరై దీక్షా దివస్ కార్యక్రమం లో రక్తా దాన కార్యక్రమన్నీ దగ్గరుండి పర్యవేక్షించారు. కేసీఆర్ ఉద్యమ, పోరాట ఘట్టాలను మల్లారెడ్డి గుర్తుచేశారు.దీక్షా దివస్ కార్యక్రమనికి బారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రసాదం.. అపవిత్రం



అన్యమతస్తులను ఆలయాల్లో నియమించవద్దని, ఎలాంటి పనులు చేయించవద్దని దేవాదాయ శాఖ చట్టం చెబుతుంది. కానీ ఇందుకు విరుద్ధంగా నగరం నడిబొడ్డున ఉన్న కాశీవిశ్వనాథుడి ఆలయంలో ఉన్న ఉపాలయంలో ఏకంగా ప్రసాదాలను, అన్నదానానికి సంబంధించిన వంటకాలను అన్యులే చేస్తున్నారంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలిసినా కార్యనిర్వహణాధికారి మాత్రం తనకు ఉద్యోగులు దొరకకపోతే ఏం చేయాలంటూ వారినే కొనసాగించాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. సలీమ్ అనే వ్యక్తి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో దేవాదాయశాఖ పరిధిలోని ప్రముఖ శివాలయంలో ప్రసాదం తయారు చేస్తున్నాడు. దేవాలయంలో ఉపాలయంగా ఉన్న అమ్మవారి ఉద్యాపనకు సంబంధించిన పూరీలు, శనిగెలు, రవ్వకేసరి ఇతడితో చేయిస్తున్నారంటూ భక్తులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. ఆలయాల్లో అన్యమతస్తులను ఏ పనికి వినియోగించరాదంటూ కఠిన నిబంధన ఉన్నప్పటికీ ఈ ఆలయంలో మాత్రం వేరే వంటవారు దొరకడం లేదనే సాకుతో దొరికిన వారితో ప్రసాదాలు చేయించడం ఈ ఈవోకే చెల్లింది.విషయం ఆ నోటా ఈ నోటా బయటకు రావడంతో ఆలయ అర్చకుడు అతడిని మందలించినట్లు సమాచారం. శివాలయంలో మాత్రం నివేదన ఒక పరిచారకుడితో చేయిస్తుండగా అమ్మవారికి మాత్రం ఏకంగా అన్యమతస్తులతో చేయించడం.. ఇదేమని అడిగిన దేవాదాయ ఉద్యోగులను వేధిస్తున్నట్లు ఆలయంలో చెప్పుకుంటున్నారు. వీరిని పెట్టుకోవడం ద్వారా తనకు కావలసిన ముడుపులు ముట్టడమే కాకుండా ఎక్కడైనా ఫంక్షన్లు ఉంటే వీరిని తక్కువ రేటులో తీసుకుపోతున్నారంటూ ఆలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆలయంలో జరుగుతున్న ఈ వ్యవహారాన్ని కొందరు భక్తులు ఫొటోలు తీసి దేవాదాయశాఖ కమిషనర్కు ఫిర్యాదు చేయడానికి సిద్ధమవడంతో దేవాలయ అధికారి ప్రస్తుతం అతడిని పనికి రావద్దని చెప్పినట్లు తెలిసింది. అయితే వారం వారం వచ్చి అమ్మవారికి ఇచ్చే నివేదన మొదలుకొని భక్తుల కోసం జరిపే అన్నదానం వంటలు కూడా సలీమ్ అతడి బృందమే చేస్తున్నదని భక్తులు ఆరోపించారు.

# నీ మనసు నాకు తెలుసు



భోజనం చేసి మంచం ఎక్కబోతుండగా సెల్ మోగింది. చేసింది పార్వతి. విశాఖపట్నం నుంచి. ఆత్రంగా ఆన్ చేశాడు శివ."చెప్పు!""గచ్చిబౌలీలోని ఓ పేరున్న సాఫ్ట్‌వేర్ కంపెనీ క్యాంపస్ సెలక్షన్స్‌లో నాకు ఉద్యోగం వచ్చింది. ఆ శుభవార్తను నీతో పంచుకుందామని చేశాను!""నీలాంటి తెలివిగల అమ్మాయిని వేలమందిలో ఒకదానిగా ఊహించలేను. నిన్ను ఓ ఉన్నత వ్యక్తిలా తీర్చిదిద్దాలనుకున్నాను!" ఫోన్ ఆఫ్ చేసేశాడు శివ.ఉదయం బ్రేక్‌ఫాస్ట్ టేబుల్ దగ్గర కొడుకుతో.. "రాత్రి మామయ్య ఫోన్ చేశాడురా శివా! పార్వతికి హైదరాబాద్‌లోనే ఉద్యోగం వచ్చిందట. ఆఖరి సంవత్సరం పరీక్షలు అవ్వాలి గదా! చేరేందుకు ఎలా లేదన్నా ఆరునెలలు పడుతుంది. ఈలోగా నీ హౌస్‌సర్జన్ పీరియడూ పూర్తవతుంది. ఇక్కడ మంచి స్థలం చూస్తే హాస్పిటల్‌కు బిల్డింగ్ కట్టిస్తాను అంటున్నాడు!"చెప్పాడు చిదంబరం."నాన్నా! విషయం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. నేను పుట్టిన గ్రామం సాయిరాంపురంలోనే వైద్యం చేయాలనుకుంటున్నాను. తాతయ్య ఆ ఊళ్లో పొలాలు కొన్నాడు, తోటలు కొన్నాడు. రాజభవనంలాంటి ఇల్లు కట్టించాడు. అన్నిటికీ మించి బతికి ఉన్నంతకాలం ఆ ఊరి ప్రజలంతా ఆయన్ను దేవుడిలా కొలిచేవారని నువ్వే చాలాసార్లు చెప్పావ్. అందుకే ఆ ఊళ్లో ఆయన పేరున ఆసుపత్రి ప్రారంభించాలనేది నా కోరిక!""మూడొందల గడపే ఉన్న ఆ ఊళ్లో ఉండలేకనే గదా నీ ఐదోఏట మనం హైదరాబాద్ వచ్చింది!" "ఊళ్లో మన పొలాల్ని, తోటల్నీ, ఇంటినీ.. ఇప్పటికీ అక్కడి వాళ్లంతా పోయిన దత్తాత్రేయుడు గారి ఆస్తులే అంటున్నారు గానీ, ఇప్పుడు వాటికి సొంతదారుడివైనా నీ పేరు ఎవరూ తలుచుకోవటం లేదు. కారణం?"కొడుకు మాటలకు ఆయనకు చికాకు వేసింది."వాటిని అనుభవిస్తున్నామేగానీ, ఊరి ప్రజలకు తాతయ్యలాగా మనమేమైనా సేవ చేశామా? మేలు చేశామా?""అక్కడ ప్రాక్టీస్ పెడితే నీకు బ్రేక్‌ఫాస్ట్‌కైనా సరిపడే ఆదాయం వస్తుందా?" "నేను ఆదాయం గురించి ఆలోచించటం లేదు. అక్కడ వైద్యం చేస్తూ ఆయన పేరును సువర్ణాక్షరాలతో లిఖించి, తరతరాలు గుర్తుంచుకునేలా చేయాలనేదే నా ఆకాంక్ష!"చిదంబరం విసురుగా లేచి, గొంతు పెంచి.. "అంటే.. లక్షలు పోసి చదివిన ఆ చదువును గంగపాలు చేస్తానంటావ్. అంతేనా?" అరుస్తున్నట్లుగా అన్నాడు. "తాతయ్య ఇచ్చిన ఆస్తిని పెట్టుబడిగా పెట్టి నాతో వ్యాపారం చేయిద్దామని అనుకుంటున్నావని నేనెప్పుడూ అనుకోలేదు!"ఆయన కళ్లు ఎర్రబడినాయి. ముక్కుల్లోనుంచి వెచ్చటి గాలి రాసాగింది.

"సంక్రాంతికి మనం సాయిరాంపురంలో కలుస్తున్నామా?".. పండుగ ఇంకో వారంరోజులు ఉందనగా పార్వతికి ఫోన్ చేసి అడిగాడు శివ. "నువ్వు వస్తున్నావో లేదో తెలియదు గానీ, నేను మాత్రం అమ్మా నాన్నలతో గడపటానికి వెళుతున్నాను!" కంఠంలో కోపం ఎంత నిగ్రహించుకున్నా ఆగటంలేదు. అందుకు కారణం.. అతను ఆ పల్లెటూరులో ఉండటానికే నిర్ణయించుకున్నట్లు స్పష్టంగా వారం రోజుల క్రితం ఫోన్ చేసినప్పుడు చెప్పటంతో. "కానీ, నేను నీకోసమే వద్దామనుకుంటున్నాను!" ఆమె కోపాన్ని తగ్గించాలి అన్నట్లుగా అన్నాడు. "అది ఆనందమే కానీ, నేను చదివిన చదువును వృథా చేస్తూ నువ్వు కోరినట్లుగా శాశ్వతంగా అక్కడే ఉండాలనుకోవటం జరగని పని!" మాటల్లో ఏ తడబాటు లేకుండా స్పష్టంగా చెప్పేసింది. "చదివిన చదువు ఎందుకు వృథా అవుతుంది.అది మన పిల్లల వృద్ధికి ఉపయోగపడదా?""అక్కడ ఉంటే వాళ్లకు చదువు రాకపోంగా అలవాటయ్యేది మట్టిలో దొర్లటమే!""నువ్వు పుట్టిందీ, నేను పుట్టిందీ ఆ మట్టిలోనే. నువ్వన్నదే నిజమైతే నేను డాక్టర్‌ను అయి ఉండేవాడిని కాదు, నువ్వు బీటెక్ చేసేదానివీ కాదు! దానికి కారణం మన తాతయ్య. అందుకు కృతజ్ఞతగా ఆయన పేరున మనం మన గ్రామాన్ని వృద్ధిలోకి తీసుకురావాలనేది నా ఉద్దేశం!" చిన్నగా అన్నాడు."ఇప్పటికీ మీ అమ్మానాన్నా అక్కడే ఉన్నారు. వారికి నువ్వు ఒక్కదానివే. ఊరి ప్రజలను వదిలేయ్, నిన్ను కన్నవారిభవిష్యత్తుకైనా తోడుగా ఉండాలని ఎందుకనుకోవు!""ఆడపిల్లకు భవిష్యత్తు అత్తగారిల్లే కానీ.. పుట్టిల్లు కాదు!" శివ నవ్వాడు."పోనీయ్.. భర్త ఉండే ఊరునైనా నీ ఊరే అనుకోలేవా?""నా భర్తకు నేను కావాలనుకుంటే నా బాటలోనే నడుస్తాడు!" రోషంగా అన్నది.ఆ రాత్రి వారి నడుమ జరిగిన మాటలు ఇద్దరి మనస్సులనూ ముల్లలా గుచ్చుకుంటూనే ఉన్నాయి.సంక్రాంతికి రెండు రోజుల ముందే పార్వతి సాయిరాంపురం వచ్చింది. శివకూడా తల్లిదండ్రులతో కలిసి పండగకు వారం రోజులు అక్కడ గడిపేలా వచ్చాడు. వచ్చిన రోజు రాత్రే పదకొండు గంటలప్పుడు శివ పడుకున్న గదిలోకి వచ్చింది పార్వతి. నిద్ర పట్టక పుస్తకం చదువుకుంటున్న అతను ఆమెను విచిత్రంగా చూస్తూ తలెత్తి లేచాడు."చెప్పు!""చెప్పేందుకు ఏమున్నది. ఈ నాలుగు రోజులూ సర్వం మరిచి హాయిగా గడుపుదామని వచ్చాను. పెద్దవాళ్లకు మన నిర్ణయాలను చెప్పి వాళ్ల మనస్సులను కలుషితం చేయటం నాకిష్టంలేదు. ఇప్పుడు ఆ విష యాన్ని చర్చనీయాంశం చేయబోకు!" అని చెప్పి, ఎలా వచ్చిందో అలాగే అక్కడనుండి వెళ్లిపోయింది పార్వతి.చీకటి ఇంకా దోబూచులాడుతుండగానే వీధులన్నీ భోగి మంటలతో చల్లటి వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. పార్వతిని నిద్రలేపుతూనే.. "ఒంటికి నలుగు పెట్టుకో! తలంటి పోసుకుందువుగాని!" అని అత్తయ్య అనటంతో.. ముఖం కడుక్కుని అందుకు సిద్ధమైంది.పాలేరు దొడ్లో రాళ్ల పొయ్యిమీద పెద్ద డేగిసాతో నీళ్లు కాగపెడుతున్నాడు. అత్తే నీళ్లుపోసింది."జడ వేసుకోవద్దు. అటు మోకాళ్లదాకా ఉన్న జుట్టు ఆరినట్లూ ఉంటుంది, ఇటు అందంగానూ ఉంటుంది. చాలామంది ఆడపిల్లలు జడ వేసుకోవటం ఎప్పుడో మానేశారు. పట్టు పరికిణీ కుట్టించి తెచ్చాను. అదే రంగు ఓణీ కూడా. వాటిలో ఇరవై యేళ్లు దాటుతున్నా పదహారేళ్ల పిల్లలాగానే కళకళలాడుతూ కనబడతావ్. కళ్లకు కాటుక పెట్టుకో, కాళ్లకు పసుపురాసుకో. టిఫిన్ తిని నువ్వు, బావా తోటకు వెళ్లి మల్లెపూలు తెస్తే సాయంత్రం పూలజడ వేస్తాను!"అది తన ఇంటికి అందాన్నే కాదు, ఆనందాన్ని కూడా తీసుకురావాలనేది ఆమె కోరిక. పూలు పాలేరైనా తెస్తాడు. కానీ, ఆమె అంత శ్రద్ధగా తనను అలంకరించి బావతోపాటు ఎందుకు పంపాలనుకుంటున్నదో అర్థమవుతూనే ఉన్నది పార్వతికి. తన అందంతో బావను మైమరిపింప చేస్తే తనకు దూరమవ్వలేక మనసు మార్చుకుని హైదరాబాద్‌లోనే ప్రాక్టీస్ పెడతాడనేది ఆమె ఆలోచన అయివుండవచ్చు. ఆమె చెప్పినట్లుగా బీరువాలోని నగలు తీసి పెట్టుకుంటూ.. "ఇప్పుడు ఇవన్నీ ఒంటికి తగిలించుకోవటం ఫ్యాషన్ కాదు అత్తా!" అన్నది నసుగుతున్నట్లుగా.

"మెడలో సన్నటి గొలుసే బాగుంటుంది!""నువ్వు ఈ పండగ మూడురోజులూ లక్ష్మీదేవిలా సువర్ణకాంతులతో వెలిగిపోవాలి!"శివ కూడా తయారవ్వటంతో ఇద్దరూ తోటకు బయల్దేరారు. పది దాటింది. కొద్దిగా ఎండ వచ్చినా తగ్గని చలి. దారినపోతున్న వాళ్లు ఆగిమరీ చూస్తున్నారు వాళ్లిద్దరినీ. ముసలివాళ్లయితే.. "దత్తాత్రేయుడిగారి మనవడు, మనవరాలు".. "ఊరికే కళ వచ్చింది!" అని మురిసిపోతున్నారు.పావుగంటలో తోటలో కాలు పెట్టారు ఇద్దరూ. ఆహ్లాదకరమైన దృశ్యం. కురుస్తున్న మంచులోనుంచి చెట్లసందులగుండా బూడిద రంగులో చొచ్చుకొస్తున్న సూర్య కిరణాలు. చెట్ల కుదుళ్లను శుభ్రంచేస్తూ నీరు పెడుతున్న పనివాళ్లు. ఆకుల గలగలల మధ్య పిట్టల కూతలు."నువ్వు ఏదైనా కిందకున్న చెట్టుకొమ్మ మీద కూర్చుంటే ఫొటో తీస్తాను. వనదేవతలా ఉన్నావ్!" ఆమెనే తన్మయంగా చూస్తూ మల్లెతీగల దగ్గర నిలబడి పూలు కోస్తున్న పార్వతితో అన్నాడు."నీ ఫోనంతా నా ఫొటోలే కదా! ఇంకెన్ని తీస్తావ్?" "చిందులేస్తున్న చిరునవ్వుల రాణికి ఎన్ని ఫొటోలు తీసినా తక్కువే. ఎలాగూ మనం కలిసి ఉండాలనుకోవటంలేదు కాబట్టి.. కనీసం నా బెడ్‌రూంలో గోడమీదన్నా నువ్వు ఫొటో రూపంలో కూర్చుని, నన్ను మురిపిస్తూ నీ కళ్లల్లోని వెలుగును నా మీదకు వెన్నెల్లా వెదజల్లుతుంటే ఆస్వాదిస్తూ ఆనందిద్దామని!""బెడ్‌రూంలో నా ఫొటో పెట్టుకుని చూస్తూ కూర్చుంటే.. నీ అర్ధభాగం అట్లకాడ తిరగేస్తుంది!""శరీరానికే వాతలు. మనస్సు కోరుకున్న వాళ్లతో విహరిస్తూ ఎలాంటి ఆటుపోట్లనైనా సంతోషంగా ఎదుర్కోగలదు.!" కవ్విస్తున్నట్లుగా అన్నాడు."అవసరమొస్తే పూలదండా వేయవచ్చు. అవునా?" కసిగా అన్నది.. తన మాట విననంటున్నందుకు కోపంతో. ఆమె మాటలు చురకత్తులై అతని గుండెల్లో దిగబడటంతో, కళ్లు నిప్పులు కురిపించసాగినాయి. క్షణం కూడా ఆలస్యం చేయకుండా అడుగు దూరంలో ఉన్న ఆమె ముందుకు దూకుతూనే.. పెద్ద శబ్దమయ్యేలా ఆమె చెంపమీద ఛళ్లుమంటూ కొట్టాడు."నోర్మూయ్.అవసరానికే మాటలు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 3న మహా ధర్నా.

**- శేరిలింగంపల్లి లో జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొండా విజయ్ కుమార్ లతో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ పిజేఆర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసెంబర్ 3 న జరిగే మహా ధర్నా పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్, కార్యదర్శి షకీల్, ఈసీ సభ్యులు ప్రణయ్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొండా విజయ్ కుమార్, కోశాధికారి వరుణ్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత అనేక సంవత్సరాలుగా అత్యంత నిరాదరణకు గురైన వర్గం జర్నలిస్టులేననడంలో ఎంత మాత్రం సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగు పడలేదని, ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. నాడు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక వృత్తి సౌకర్యాలు సైతం మాయమైపోయా యన్నారు.. ఉద్యమ కాలంలోనూ, ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమై పోయాయని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తున్నది ఆవేదన వ్యక్తం చేశారు.నూతన పాలసీని రూపొందించి అక్రెడిటేషన్లు జారీ చేయడం, ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, అనేక వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం తీవ్రమైన అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న దని మండిపడ్డారు. మీడియా విషయాలను పట్టించుకోవాల్సిన సమాచార శాఖ కమిషనర్లను తరచూ మార్చడం, ఆ శాఖను నిర్వహిస్తున్న మంత్రి దాని మీద దృష్టి సారించకపోవడం జర్నలిస్టులలో ఆందోళన కలిగిస్తుందన్నారు.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో సమాచార శాఖ పూర్తిగా విఫలమైందిని, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందాలు గత రెండేళ్ల కాలంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనేక దఫాలు కలిసి జర్నలిస్టుల సమస్యలపైన, సంక్షేమంపైన విజ్ఞాపన పత్రాలు సమర్పించాయని గుర్తు చేశారు.కలిసిన ప్రతిసారీ మంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చకపోవడం విచారకరం అన్నారు. అంతేకాకుండా గడిచిన రెండేళ్ల కాలంలో సమాచార శాఖ కమిషనర్లకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వ వైఖరి పట్ల రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో సహా 33 జిల్లాల్లో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, దీనితో ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందని. మన న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పోరుబాట పట్టాలని నవంబర్ 6, 2025న రంగారెడ్డి జిల్లా ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకుందని, అందులో భాగంగా హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 3న మహా ధర్నా. శేరిలింగంపల్లి లో జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొండా విజయ్ కుమార్ లతో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.

**– అక్షర శకం, శంకర్ పల్లిబీ నవంబర్ 29.**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ పిజేఆర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసెంబర్ 3 న జరిగే మహా ధర్నా పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్, కార్యదర్శి షకీల్, ఈసీ సభ్యులు ప్రణయ్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొండా విజయ్ కుమార్, కోశాధికారి వరుణ్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత అనేక సంవత్సరాలుగా అత్యంత నిరాదరణకు గురైన వర్గం జర్నలిస్టులేననడంలో ఎంత మాత్రం సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగు పడలేదని, ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. నాడు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక వృత్తి సౌకర్యాలు సైతం మాయమైపో యాయన్నారు. ఉద్యమ కాలంలోనూ, ఆ తర్వాత పదేళ్ల పాలన లోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమె పోయాయని,ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తున్నది ఆవేదన వ్యక్తం చేశారు.నూతన పాలసీని రూపొందించి అక్రెడిటేషన్లు జారీ చేయడం, ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, అనేక వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం తీవ్రమైన అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న దని మండిపడ్డారు.మీడియా విషయాలను పట్టించుకోవాల్సిన సమాచార శాఖ కమిషనర్లను తరచూ మార్చడం, ఆ శాఖను నిర్వహిస్తున్న మంత్రి దాని మీద దృష్టి సారించకపోవడం జర్నలిస్టులలో ఆందోళన కలిగిస్తుందన్నారు.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో సమాచార శాఖ పూర్తిగా విఫలమైందిని,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందాలు గత రెండేళ్ల కాలంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనేక దఫాలు కలిసి జర్నలిస్టుల సమస్యలపైన, సంక్షేమంపైన విజ్ఞాపన పత్రాలు సమర్పించాయని గుర్తు చేశారు.కలిసిన ప్రతిసారీ మంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చకపోవడం విచారకరం అన్నారు. అంతేకాకుండా గడిచిన రెండేళ్ల కాలంలో సమాచార శాఖ కమిషనర్లకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వ వైఖరి పట్ల రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో సహా 33 జిల్లాల్లో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,దీనితో ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందని.మన న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పోరుబాట పట్టాలని నవంబర్ 6, 2025న రంగారెడ్డి జిల్లా ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకుందని,అందులో భాగంగా హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ లో గల రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద డిసెంబర్ 3వ తేదీ, ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించాలని టియుడబ్ల్యూజే నిర్ణయించిందన్నారు.. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం కదా అని ఇన్నాళ్లు ఓపిక పట్టామని,ప్రభుత్వం పాతది అయిపోయిన కనీసం కొత్త అక్రీడేషన్ లు కూడా పొందలేక పోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు.మన జిల్లాలోనే కాకా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన పని వత్తిడి కారణంగా మన జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పిట్టల్ల రాలుతున్నారని, హెల్త్ కార్డులు రాక ఖరీదైనా వైద్యం చేయించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 న జరిగే ధర్నా కు శేరిలింగంపల్లి నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలని పిలుపునిచ్చారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని,సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలనే 5 ప్రధాన డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే నెల 3 న జరిగే ధర్నాకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున వాహనాల్లో సమాచార కమిషనర్ కార్యాలయానికి తరలి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్యామ్, మూర్తి,శ్రీనివాస్ గౌడ్, నాగేందర్ రెడ్డి,విజయ్, మల్లేష్, శంకర్,శ్రీనివాస్, నరేష్, ప్రభాకర్, శశి, ప్రవీణ్, మణికంఠ,టిల్లు, బస్వరాజ్, షారఫొద్దీన్, యాసీన్, సింహాద్రి,మహేందర్, ప్రవీణ్,ఫారుక్, ఫరీద్, జయరాం, మారం శ్రీనివాస్, లక్ష్మీకాంత్, శంకర్, లక్ష్మణ్, గోవర్ధన్ రెడ్డి, మణికంఠ, డానియల్ , కాజా,తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద డిసెంబర్ 3వ తేదీ, ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించాలని టియుడబ్ల్యూజే నిర్ణయించిందన్నారు.. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం కదా అని ఇన్నాళ్లు ఓపిక పట్టామని,ప్రభుత్వం పాతది అయిపోయిన కనీసం కొత్త అక్రీడేషన్ లు కూడా పొందలేక పోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు.మన జిల్లాలోనే కాకా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన పని వత్తిడి కారణంగా మన జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పిట్టల్ల రాలుతున్నారని,హెల్త్ కార్డులు రాక ఖరీదైనా వైద్యం చేయించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 న జరిగే ధర్నా కు శేరిలింగంపల్లి నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలని పిలుపునిచ్చారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని,సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలనే 5 ప్రధాన డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే నెల 3 న జరిగే ధర్నాకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున వాహనాల్లో సమాచార కమిషనర్ కార్యాలయానికి తరలి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్యామ్, మూర్తి,శ్రీనివాస్ గౌడ్, నాగేందర్ రెడ్డి,విజయ్, మల్లేష్, శంకర్,శ్రీనివాస్, నరేష్,ప్రభాకర్, శశి, ప్రవీణ్, మణికంఠ,టిల్లు, బస్వరాజ్, షారఫొద్దీన్, యాసీన్, సింహాద్రి,మహేందర్, ప్రవీణ్,ఫారుక్, ఫరీద్, జయరాం, మారం శ్రీనివాస్, లక్ష్మీకాంత్, శంకర్, లక్ష్మణ్, గోవర్ధన్ రెడ్డి, మణికంఠ, డానియల్ , కాజా,పాల్గొన్నారు.

# మూసాపేట్ భూములపై వెనక్కి తగ్గిన సర్కార్

**స్థానిక ప్రయోజనాలను** కాలరాసి, ఖజానా నింపుకొనేలా తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ సర్కారు వెనక్కి తగ్గింది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, కోర్ సిటీలో కీలకమైన భూమిని రక్షించడంలో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఆదాయం కోసం ఒకప్పటి హుడా మాస్టర్ ప్లాన్‌లోని మూసాపేటలో 15 ఎకరాల విస్తీర్ణంలో భూమిని వేలానికి పెట్టింది. పారిశ్రామిక వాడల రవాణా పార్కింగ్ సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ స్థలాన్ని కేటాయిస్తే.. ఇప్పుడున్న సర్కారు వీటిపై బేరసారాలు చేయడంపై మండిపడింది.స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భూముల పరిరక్షణ కోసం ప్రభుత్వాన్ని కలిసి, హెచ్ఎండీఏ నిర్వహించే భూముల వేలం నుంచి మూసాపేట్ ల్యాండ్ పార్శిల్ తొలగించాలని స్పష్టం చేశారు. బహుళ ప్రయోజనాలు, భవిష్యత్ అవసరాల దృష్టిలో పెట్టుకుని భూముల వేలాన్ని నిలిపివేయాలని బీఆర్ఎస్ చేసిన డిమాండ్‌తో కాంగ్రెస్ పునరాలోచనలో పడింది. కాదు కూడదని, వేలానికి దిగితే%ొ% భూముల కోసం పోరాటమే ఉంటుందని తేల్చి చెప్పడంతో.. ఎట్టకేలకు వేలం జాబితా నుంచి మూసాపేట్ ల్యాండ్ పార్శిల్‌ను తొలగించింది. హుడా ఆధ్వర్యంలో కూకట్‌పల్లి మండలంలోని మూసాపేట్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 121–141, 146, 147, 155–157లోని 11.48 ఎకరాలు, 3.18 ఎకరాల విస్తీర్ణంలోని రెండు సైట్లను విక్రయించడానికి హెచ్ఎండీఏ ఏర్పాటు చేసింది.ఎకరం రూ. 75 కోట్ల చొప్పున విక్రయించనున్న ఈ భూములను కూకట్‌పల్లి వాసుల కోసం మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూడా ఈ అంశంపై రాష్ట్ర సర్కారు పెద్దలను కలిసి మూసాపేట్ భూముల ఆవశ్యకతను వివరించారు. భూముల వేలానికి కంటే, స్థానికుల కోసం మౌలిక వసతులను కల్పించే భవనాలు, మైదానాల నిర్మాణానికి ఇవ్వాలని సూచించారు. కానీ ప్రభుత్వం మాత్రం ఈ భూములను వేలం వేయడం ద్వారా ఖజానా నిండుతుందని




భావించింది. తొలుత జాబితాలో పేర్కొన్నా.. చివరకు భూముల పరిరక్షణకు పెరుగుతున్న మద్దతుపై ఈ నిర్ణయం బెడిసికొట్టక ముందే కాంగ్రెస్ వెనక్కి తగ్గింది.కోర్ సిటీలో విశాలమైన ల్యాండ్ పార్శిల్‌దశాబ్దాల కాలం నుంచి ఈ ప్రాంతాన్ని ట్రక్ పార్క్‌గా వినియోగించారు. అప్పటి అవసరాలకు అనుగుణంగా నగరానికి **వచ్చే వీలు లేకుండా, శివారు ప్రాంతంలోనే ట్రక్కులు, భారీ వాహ**నాలు నిలుపుకొనేందుకు ఏర్పాటు చేశారు. దీంతో నగరంలో భారీ వాహనాల తాకిడి తగ్గింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ భూములను విక్రయించాలనే నిర్ణయంతో భారీ ల్యాండ్ పార్శిల్ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. శరవేగంగా పెరుగుతున్న జనాభాతో కిక్కిరిపోతున్న మహానగరంలో కనుచూపు మేర ఖాళీ జాగాలు లేకుండా పోతాయని స్థానికులు మండిపడ్డారు. భవిష్యతులో వచ్చే భారీ నిర్మాణ కార్యకలాపాలపై ఆవేదన చెందారు. వేలం కంటే ముందుకు స్థానిక అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వం వేలం నిర్వహిస్తున్న సమయంలోనే ఈ ల్యాండ్ పార్శిల్‌ను జాబితా నుంచి తొలగించింది. దీంతో డిసెంబర్ 5న కేవలం కోకాపేట్‌లోని గోల్డెన్ మైల్ ప్రాజెక్టులోని ల్యాండ్ పార్శిల్‌కు మాత్రమే హెచ్ఎండీఏ వేలం నిర్వహించనుంది.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌ను వెంటాడుతాం

**హైదరాబాద్:** విద్యా, ఉద్యోగాలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. శుక్రవారం గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు, యువజన, బీసీ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ఆర్.కృష్ణయ్య నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఆయన మాట్లాడుతూ. 42శాతం రిజర్వేషన్లపై ప్రతి దశలోనూ సీఎం రేవంత్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో జీఓ46ను తీసుకొచ్చి బీసీలను ప్రభుత్వం దగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రానున్న పార్లమెంటు సమావేశాల్లో 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేలా త్వరలో తాము ప్రధాని నరేంద్రమోదీని కలిసి విన్నవిస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లపై త్వరలో పరేడ్‌మైదానంలో లక్షలాది మందితో కలిసి భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. తద్వారా కాంగ్రెస్ సర్కారును ఎండగడతామన్నారు. అప్పటికీ స్పందించని పక్షంలో ఢిల్లీలోని జంతర్‌మంత్ వద్ద ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, డాక్టర్ అరుణ్‌కుమార్, బీసీ రాష్ట్ర ప్రతినిధులు కొండా దేవన్న, నీలా వెంకటేశ్, భూమన్నగౌడ్, గుజ్జ సత్యం, రాజేందర్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పది పై పరేషాన్ ఆ టీచర్లకు పరీక్షే

**హైదరాబాద్ :** పదో తరగతి పరీక్షలు జిల్లాలోని ప్రైవేట్ ఉపాధ్యాయులకు సవాల్‌గా మారాయి. ప్రతి సబ్జెక్టులో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు ఆదేశాలు జారీచే స్తున్న తరుణంలో టీచర్లు సతమతమవుతున్నారు. తరగతి గదిలో పాఠాలు బోధిస్తుండడంతోపాటు విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత



వారితో ఫోన్‌లో మాట్లాడడం, సందేహాలను నివృత్తి చేయడం లాంటివి చేస్తుండడం ఆసక్తికరంగా మారింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ఎస్ఎస్‌సీ బోర్డు కొన్ని రోజుల క్రితం విడుదల చేసింది. వచ్చే ఏడాది మార్చి 27 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో అటు పాఠశాలలో, ఇటు ఇంటిలో విద్యార్థులపై టీచర్లు, తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించారు. సబ్జెక్టుల్లో ఫెయిలైతే చర్యలు పదో తరగతి పరీక్షలు విద్యార్థుల కంటే వారికి పాఠాలు బోధించే టీచర్లకే సవాల్‌గా మారినట్లు కనిపిస్తోంది. ఇందుకు పలు పాఠశాలల్లో యాజమాన్యాలు పెడుతున్న కండీషన్లే ఉదాహరణగా నిలుస్తున్నాయి. సబ్జెక్టుల్లో వందశాతం పాస్‌కావడంతో పాటు విద్యార్థులు బైకి బై మార్కులు సాధించేందుకు కృషి చేసిన టీచర్లకు ప్రత్యేక బహుమతులు ఇస్తామని, వేతనాల పెంపు కచ్చితంగా చేస్తామని హామీ ఇస్తున్నారు. విద్యార్థులు ఫెయిలైతే అందుకు బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. ప్రైవేట్ టీచర్లకు ఆయా యాజమాన్యాలు జారీ చేసిన హెచ్చరికల మాదిరిగానే విద్యాశాఖాధికారులూ సర్కారు ఉపాధ్యాయులకు సూచిస్తున్నారు. పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు.

# నగరంలో మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లు

**హైదరాబాద్:** నగరానికి ఉపాధికోసం వచ్చే కార్మికులకు ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంతగానో దోహదపడ్డాయని, ఈ క్యాంటీన్లను నిరుపేద ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కోరారు. కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్‌లింగంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్‌లను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. అలాగే పొదుపు మహిళా సభ్యులు మరిన్ని గ్రూపులు పెంచాలని, త్వరలో వడ్డీలేని బ్యాంక్ రుణాలు ఇప్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఇందిరమ్మ క్యాంటీన్లను మహిళా పొదుపు గ్రూపు సభ్యులకు అప్పగించి, వారి ఆర్థిక స్వావలంభనకు తోడ్పాడుటును అందిస్తామని తెలిపారు. మేయర్




గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో అవసరమైన చోట ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ నగరంలోని పేదల ఆకలి తీర్చడానికి గత ప్రభుత్వం ప్రారంభించిన భోజన కేంద్రాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా క్యాంటీన్ల వద్ద కార్మికులు, ప్రజలతో కలిసి మంత్రి పొన్నం, మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి, కార్పొరేటర్లు జి.రచనశ్రీ, కె.రవిచారి, గౌసుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ముఠాజైసింహా, బీజేపీ నాయకులు జి.వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించారు

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్‌లో జరిగిన దీక్షా దివస్ వేడుకల్లో మాజీ మంత్రి , ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలు, శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి, జయశంకర్ సార్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుడూ. .అహిం సా మార్గంలో



గాంధీ దేశానికి స్వాతం త్ర్యం తీసుకొచ్చారు. ప్రత్యేక రాష్ట్రం తీసుకు రావడం ఒక చరిత్ర. 1969 లోనే తెలం గాణ ఉద్యమం పురుడుపోసుకుంది . 2001లో కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటై న బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ ఏర్పడిం దన్నారు. తెలంగాణ సాధించాలనే సంకల్పం, చిత్తశుద్ధితో కేసీఆర్ పోరాడా రు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మన రాష్ట్రం తెలంగాణ సాధించుకోవాలనే తపనతో కేసీఆర్ పోరాడారు. కేసీఆర్ అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించారు. కేసీఆర్ పుణ్యంతోనే అనేకమందికి పదవులు వరించాయని%ా% అవి కేసీఆర్ భిక్ష అని అన్నారు. కేసీఆర్ భిక్ష అని మర్చిపోకండి. కేసీఆర్ నిర్మించిన సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ సెంటల్, ప్రగతి భవన్‌లో ఎలా ఉంటున్నారని ప్రశ్నించారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌ది. పేదల ఆకలి తీర్చాలని అన్నపూర్ణ కేంద్రాలను ప్రారంభిస్తే.. ఇందిరా క్యాంటీన్లుగా మార్చారు. కేసీఆర్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పేరుతో పంచుతుంది. మీరు ఇప్పుడు ఎక్కిన గద్దెలు, పదవులు కేసీఆర్ భిక్ష అని మర్చిపోకండని హితవు పలికారు. కేసీఆర్ ప్రాణత్యాగానికి పాల్పడితే తెలంగాణ వచ్చింది. మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకే కావాలి అంటూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో అనేక అభివృద్ధి పనులు చేసుకున్నాం. కేసీఆర్ మళ్లీ రావాలి.. అని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు కేసీఆర్ ఒక చరిత్ర . మాయ మాటలు, మోసం హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, కాంగ్రెస్ అన్నింటా విఫలమైందని మండిపడ్డారు.

# అక్రమ నిర్మాణాల నేలమట్టం

**హైదరాబాద్ :** ఎన్నిసార్లు చెప్పినా వినరు.. మాకెవరు అడ్డురాగలరు అన్నట్లుగా కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను, నీటి వనరుల ఆక్రమణకు ప్రయత్నిస్తుంటారు. అధికారుల అండదండలు ఉన్నాయన్న ధీమాతో.. చట్టాలను ఏమాత్రం లెక్కచేయకుండా అక్రమ కట్టడాలను నిర్మిస్తుంటారు. ఇటువంటి వాటిని అధికారులు ఉపేక్షించరు. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై ఉక్కుపాదం మోపుతూ.. తాజాగా రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు భారీగా కూల్చివేతలు చేపట్టారు. తెలంగాణలో ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడేవారిపై రెవెన్యూ అధికారులు తమ దూకుడును పెంచారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన కూల్చివేతలు ఈ తీవ్రతను తెలియజేస్తున్నాయి. కాప్రా తహసీల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో పలు సర్వే నెంబర్లలోని అక్రమ కట్టడాలను పోలీస్ పహారా మధ్య నేలమట్టం చేశారు. సర్వే నెం. 376, 377, 293, 202, 203/1, 710, 421, 812 వంటి కీలకమైన ప్రభుత్వ భూముల్లోని అక్రమ నిర్మాణాలను జేసీబీల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేష్ మాట్లాడుతూ.. జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని సర్కారు భూముల్లో ఎలాంటి కొత్త నిర్మాణాలు చేపట్టరాదని.. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రమేష్, సత్యనారాయణ, జవహర్ నగర్ ఎస్సైలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. కూకట్‌పల్లి నల్ల చెరువులో ఉద్రిక్తతమరోవైపు.. కూకట్‌పల్లిలోని నల్ల చెరువు పరిరక్షణలో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న గుడిసెలను హైడ్రా



అధికారులు కూల్చివేశారు. ఈ కూల్చివేత సందర్భంగా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ గుడిసెలను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కూలుస్తున్నారంటూ స్థానికులు హైడ్రా అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. తాము దళితులమని.. గత 50 ఏళ్లుగా ఇదే కాలనీలో నివాసం ఉంటున్నామని.. ఇది తాత ముత్తాతల నుంచి వస్తున్న ప్రభుత్వ భూమి అని.. ఇది ప్రభుత్వా నికి సంబంధించి కాదనీ స్థానికులు ఆందోళనకు దిగారు. తమ భూములను లాక్కుంటే ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది నల్ల చెరువులో కూల్చివేతల భయంతో బుచ్చమ్మ అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తూ.. హైడ్రా సిబ్బందిని నిలదీశారు. అయితే.. స్థానికుల ఆందోళన ఉన్నప్పటికీ.. భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా అధికారులు కూల్చివేత కొనసాగించి.. గుడిసెలను తొలగించారు.

# డాక్టర్‌ను ట్రాప్ చేసిన సైబర్ కేటుగాళ్లు రూ.14 కోట్లు స్వాహా

**హైదరాబాద్, నవంబర్ 29:**

సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. సైబర్ మోసాలను అడ్డుకునేందుకు పోలీసులు ఎన్నో రకాలు చర్యలు తీసుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్లు తమ పని తాము చేసుకుపో తూనే ఉన్నారు. ప్రజలను మోసం చేస్తూ భారీగా డబ్బులను కొట్టేస్తున్నారు. తమ మాయ మాటలతో



ప్రజల బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను ఈజీగా సొంతం చేసుకుంటున్నారు. యాప్‌లను, కొత్త లింక్‌లను ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు చెప్పవద్దని పోలీసులు పదే పదే చెబుతున్నారు. అయినా కూడా సైబర్ నేరగాళ్లు రోజుకో రకం మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా తెలంగాణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఓ డాక్టర్.. సైబర్ నేరగాళ్ల వలలో పడి పెద్ద మొత్తంలో నగదును పోగుట్టుకున్నాడు. వివరాల్లోకి వెళ్లితే. మొదట డాక్టర్ దానిని పట్టించుకోకపోవడంతో ట్యాక్స్ పే చేయాల్సిందే అంటూ అతడిపై సైబర్ నేరగాళ్లు తీవ్ర ఒత్తడి తీసుకొచ్చారు. ఇక డబ్బులు భారీగా వస్తాయంటే ఎవరు ఊరుకుంటారు చెప్పండి. అలాగే డాక్టర్ కూడా వచ్చే డబ్బు కోసం ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లకు దారాదత్తం చేశాడు. తాను ట్యాక్స్ పే చేసినప్పటికీ అవతలి నుంచి ఎలాంటి నగదు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించాడు. వెంటనే సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన సైబర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాక్టర్‌కు వచ్చిన మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరు పంపారు? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీ మొత్తంలో నగదును పోగుట్టుకోవద్దని ప్రజలకు సైబర్ పోలీసులు మరోసారి హెచ్చరించారు.

# తెలంగాణకు చరిత్ర కేసీఆర్

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 :** తెలంగాణ చరిత్ర కేసీఆర్ అని, దానిని ఎవరు చెరపలేరని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో శనివారం నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు కూడా కీలక పాత్ర పోషించారన్నారు. నాడు కేసార్ తెచ్చిన తెలంగాణ వల్లే నేడు ఎంతో మంది నాయకులు ప్రజా ప్రతినిధులుగా పదవులు అనుభవిస్తున్నారని అది కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. కేసీఆర్ లేని తెలంగాణ ఎవరూ చూడలేరన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీసీలను మోసం చేసి రిజర్వేషన్లకి అడ్డుపడ్డారని దమ్ముంటే



ఎంపీటీసీ ఎన్నికలకైనా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపెడతామని, అందుకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అంకుటిత దీక్ష వల్లే మనకు తెలంగాణ వచ్చిందన్నారు. ఎంతోమంది నాయకులు తెలంగాణ కోసం కష్టపడినా చివరికి సాధించలేకపోయారని, కానీ అది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. కేసీఆర్ తెలంగాణ తీసుకురావడం వల్లే ఈరోజు ముఖ్యమంత్రి స్థానంలో రేవంత్ రెడ్డి ఉన్నారని, లేకుంటే ఇలాంటి పదవులు వచ్చేవా అని ఆయన ప్రశ్నించారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వర్‌రావు, హరిప్రియ, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఉద్యమం, తెలంగాణ సాధన గురించి ప్రస్తావించారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపెడతామని హామీ ఇచ్చారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో భద్రాచలం ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, పాల్వంచ నాయకులు మంతపురి రాజు గౌడ్, కొట్టి వెంకటేశ్వర్లు, కాంపెల్లి కనకేశ్, సింధు, తపస్వి, సంకుబాపన అనుదీప్, బత్తుల వీరయ్య, పాగరు రాజశేఖర్, నవతన్, మాజీ ఎంపీపీలు సోనా, బాధావత్ శాంతి, అరుణ పాల్గొన్నారు.

# దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ పరీక్షలు చేస్తే నిజాలన్నీ బయటకు వస్తయ్

**హైదరాబాద్, నవంబర్ 29:** దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ టెస్ట్ చేస్తే హిల్ట్ పాలసీలో నిజాలన్నీ బయటకు వస్తయ్ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హిల్ట్ పాలసీపై చర్చకు రావాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్ విసిరిన బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పూర్తి ఆధారాలతో శనివారం పలు ఫైల్స్‌తో మీడియా పాయింట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చర్చల కోసం ఏర్పాట్లు చేసి మంత్రి కోసం నిరీక్షించారు. ఈ సందర్భంగా కొంత సేపు హైడ్రామా చోటు చేసుకుంది. రూ. 6.30లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు రాత్రికి రాత్రే ప్రభుత్వం జీవోను తీసుకువచ్చిందని.. చెప్పినట్లుగానే రుజువు చేసేందుకు అసెంబ్లీలో ఫైల్స్‌కు తీసుకువచ్చానన్నారు. అయితే, చైర్లకు వేసిన మంత్రుల ప్లేర్లను అసెంబ్లీ సిబ్బంది తొలగించారు. దాంతో ఉత్తమ్, భట్టి ఎప్పుడు వస్తారో కనుక్కొని చెప్పాలని సిబ్బందికి చెప్పగా. తమకు సంబంధం లేదని చెప్పి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకులకు అవగాహన లేదని చెప్పిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఛాలెంజ్ చేస్తే చర్చకు రాలేదని విమర్శించారు. భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కూడా ఎవరూ రాలేదన్నారు. సబ్ కమిటీ వేస్తే మినిట్స్, దాని విషయాలు బయటప ఎట్టారా? అంటూ



ప్రశ్నించారు. దుష్ట చతుష్టయం (భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి) లై డిటెక్టర్ టెస్టులు చేస్తే అవే నిజాలు బయటకు వస్తాయన్నారు. దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తే ఎవరూ రాలేదన్నారు. గతంలో ఇండస్ట్రియల్ కోసం కేటాయించిన భూములను మాయం చేస్తున్నారని.. గతంలో ఎవరికి అలకేట్ చేశారో వాళ్లకే దారాదత్తం చెయ్యడం వెనక ఉద్దేశం ఏంటో ప్రభుత్వం చెప్పాలన్నారు. స్వార్థం కోసం లక్షల కోట్ల ప్రభుత్వ ధనం కొల్లగొడుతున్నారని.. కేంద్ర అధిష్టానానికి కమిషన్ ఇవ్వడం కోసమే ఈ స్కామ్‌కు తెరలేపారని.. దీనిపై బీజేపీ పోరాడుతుందన్నారు. నిజంగా ప్రభుత్వం ప్రజల మేలు కోరేదైతే రూ. 6,30,000 కోట్ల ఆస్తిని కేవలం రూ. 5వేల కోట్లకు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. రాత్రికి రాత్రే దొంగలా ఎందుకు జీవోను తీసుకువచ్చారని నిలదీశారు. సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంటే సిఫారసు ప్రకారం ఎందుకు ముందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రజలు ఆవాసాలు ఏర్పరచుకుంటే.. అక్కడ ఉన్న కెమికల్ వ్యర్థాల కారణంగా ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఒక రియల్టర్‌గా, మంత్రులు మోసగాళ్లలా వ్యవహరిస్తున్నారని.. ప్రజాస్వామ్యంలో చర్చకు తావివ్వకుండా ప్రజల ఆస్తి కొల్లగొట్టడం అప్రజాస్వామికమన్నారు. హిల్ట్‌పై ఛాలెంజ్ చేస్తే ఎందుకు చర్చకు ఒక్క వ్యక్తి రాలేదని.. అంటే తప్పు ఒప్పుకున ట్లేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుంభకోణాలపై ప్రశ్నించాలని రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను కోరారు.

# ఐబొమ్మలన్నీ అక్కడి నుంచి తీసుకున్నవే గుట్టు విప్పేసిన రవి

**హైదరాబాద్:** ఐబొమ్మ రవి రెండో విడత కస్టడీ ముగిసింది. ఈ క్రమంలో అతను పోలీసుల ముందు సంచలన విషయాలు వెల్లడించాడు. రవి మెయిల్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు.. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్స్‌లో 21వేలకు పైగా సినిమాలను గుర్తించారు. పైరసీ వెబ్‌సైట్స్ నుంచి సినిమాలు రికార్డింగ్ చేసినట్టు గుర్తించారు. ఓటీటీలో వచ్చే సినిమాలను కూడా రికార్డింగ్ చేసినట్టు రవి అంగీకరించినట్లు



తెలిసింది. రికార్డింగ్ చేసిన ఆడియోలు, వీడియోల క్వాలిటీ పెంచేందుకు.. కరేబియన్ దీవుల్లో ఔట్‌సోర్సింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి రవి పోలీసులకు వివరించాడు. తాను నిర్వహించిన వెబ్‌సైట్లపై కూడా క్లారిటీ ఇచ్చాడు. ఐబొమ్మ పూర్తిపేరు ఇంటర్నెట్ బొమ్మగా వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని.. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని భావించినట్లు తెలిపాడు. అయితే డొమైన్‌లో సాంకేతిక సమస్యతో %ా% అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవే అని రవి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

## ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలం పొడిగింపు



**అమరావతి, నవంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పదవి కాలం మరో మూడు నెలలు పొడిగిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఈ నెలాఖరుతో విజయానంద్ పదవీకాలం ముగియనుంది. అయితే, అతని పదవీకాలం మరో మూడు నెలలు పొడిగించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందిఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి కాలాన్ని కేంద్రం మరో మూడు నెలలు పొడిగించింది. కొద్దిసేపటి క్రితం దీనికి సంబంధించిన ఉత్తర్వులను కేంద్రం జారీ చేసిందిఆంధ్రప్రదేశ్ ఎనర్జీ రంగంలో 14 సంవత్సరాల అనుభవం కలిగిన అధికారి విజయానంద్. 2024 డిసెంబర్‌లో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 'ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ–2024' రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ పాలసీ రాష్ట్రాన్ని 160 రెన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా మార్చే లక్ష్యాన్ని పెట్టుకుంది. అలాగే, తుఫానుల సమయంలో ఎనర్జీ సరఫరాను నిర్వహించడంలో ఆయన తీరుకు ప్రశంసలు అందుకున్నారు.

## విశాఖకు గూగుల్ పెద్ద గేమ్ ఛేంజర్



**తిరుమల:** విశాఖపట్నంకు గూగుల్ సంస్థ రావడంతో పెద్ద గేమ్ ఛేంజర్‌గా మారబోతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుఅన్నారు. సినీనటులు శ్రీకాంత్, అశోక్‌తో కలిసి శుక్రవారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ... గతంలో మైక్రోసాఫ్ట్ సంస్థ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు అద్భుతమైన మార్పులు జరిగాయని గుర్తు చేశారు. సైబరాబాద్ వంటి నగరం ఏర్పాటు కావడంలో మైక్రోసాఫ్ట్ కీలకంగా వ్యవహరించిందన్నారు.ఇదే తరహాలో గూగుల్ రాకతో విశాఖపట్నం కూడా ప్రపంచగుర్తింపు నగరంగా అభివృద్ధి చెందబోతోందన్నారు. రిలయన్స్, టీసీఎస్ వంటి అనేక సంస్థలు విశాఖవైపు చూస్తున్నాయన్నారు. కాగా, ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

## తిరుమల శ్రీవారి ఆదాయం ఎంతంటే



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమల ( ) లో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిదర్శనానికి 18 కంపార్టుమెంట్లలో వ వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం ( అవుతుందని ఆలయ అధికారులు వివరించారు.శుక్రవారం 70,044 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా 25,559 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.47 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం ..తెనాలికి చెందిన రామకృష్ణ కిలారి అనే భక్తుడు టీటీడీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం గా అందించారు. ఈ మేరకు దాత తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలోఅదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసు



**నెల్లూరు, నవంబరు29 :** సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రజానాట్యమండలి రూరల్ డివిజన్ అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు పెంచలయ్య. ఈ కేసుకు సంబంధించి నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు కీలక విషయాలు వెల్లడించారు. పెంచలయ్య తన కుమారుడితో కలిసి బైకుపై వెళ్తుండగా పది మంది అటకాయించారని.. వారందరూ మూడు బైకులతో వెంబడించారని తెలిపారు. పాతకక్షలు, గంజాయికి వ్యతిరేకంగా పెంచలయ్య పోరాటం చేశారని గుర్తుచేశారు. అలాగే ఓ ఆలయ నిర్వాహణపై గొడవలు కూడా ఆయన హత్యకు కారణమని వివరించారు. అరవ కామాక్షమ్మతో పాటు నిందితులపై రౌడీషీట్లు, పాత కేసులు ఉన్నాయని తెలిపారు. ఆ కేసుల్లో వారికి బెయిల్ రద్దు అయ్యేలా చూస్తామని చెప్పుకొచ్చారు. ఓ నిందితుడు జేమ్స్ కత్తితో పోలీసులపై దాడి చేశారని.. ఈ క్రమంలో ఆదినారాయణ అనే పోలీసు కానిస్టేబుల్‌కు తీవ్రగాయమైందని తెలిపారు. త్రుటిలో ఆయనకు ప్రాణాపాయం తప్పిందని అన్నారు. నిందితుడు నుంచి ప్రాణాలను రక్షించుకునే క్రమంలో సీఐ వేణు మొదట ఒక రౌండ్ గాల్లోకి కాల్పులు జరిపారని నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు.కామాక్షమ్మపై పలు కేసులు.'పెంచలయ్య కేసులో వైసీపీ నేత అరవ కామాక్షమ్మ, ఆమె గ్యాంగు ఉన్నారు. వైసీపీలో అరవ కామాక్షమ్మ, ఆమె గ్యాంగ్ సభ్యులు కీలక భూమిక పోషించారు. కామాక్షమ్మపై గతంలో హత్యాయత్నం, గంజాయి, ఇళ్లల్లో, రైల్వేలో దొంగతనాల కేసులు, రౌడీషీట్స్ ఉన్నాయి. వైసీపీ ఎస్సీ సెల్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి సహకారంతో కామాక్షమ్మ నేరాలకు పాల్పడుతున్నారు. కామాక్షమ్మ యాక్షన్ ప్లాన్‌ను ముఖ్య అనుచరుడు జేమ్స్ అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కామాక్షమ్మ గ్యాంగ్, వైసీపీ నేత పాలకీర్తి రవి అరాచకాలను గట్టిగా పెంచలయ్య నిలదీశారు. వారి అరాచకాలను నిలదీయడంతో నెల రోజుల వ్యవధిలోనే పెంచలయ్యని దారుణంగా హత్య చేశారు. గంజాయి విక్రయాలు, వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు పెంచలయ్య. ఆయన హత్య కేసులో నిందితులుగా వైసీపీ నేతలు కామాక్షమ్మ, రవి, జేమ్స్, మరికొందరు ఉన్నారు' అని నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.హత్యకు గురైన పెంచలయ్య మృతదేహాన్ని నెల్లూరు జీజీహెచ్‌లో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు కోటంరెడ్డి. సీపీఎం పార్టీతో పాటు, తాము పెంచలయ్య కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

# వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం



**అమరావతి, నవంబర్ 29:** సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.(శనివారం) రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. 156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వాస్తు బాలేని రైతులు తమకు వేరే చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని.. అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు.రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు.అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు.ఆ భూముల విషయంలో ఇబ్బంది లేదు: నారాయణ అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుం టోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించను న్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంఠాల్లో ఎవరికైతే ప్లాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాల నేపథ్యంలో అన్ని వెరిఫై చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు.లంక భూముల విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందన్నారు. ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు. ఉదయం 9 గంటలకు సమావేశమంటూ సమయమిచ్చామని.. అయితే కొందరు రైతుల ఆలస్యంగా వచ్చారని తెలిపారు. వచ్చే సమావేశం నాటికి అందరినీ పిలుస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఆ జిల్లాలను అలర్ట్ చేయండి దిత్వా తుఫానుపై అధికారులతో హోంమంత్రి



అమరావతి, నవంబర్ 29: నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత (శనివారం) సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## కర్నూలు రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం



**అమరావతి, నవంబర్ 29:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు.మంత్రి అచ్చెన్నాయుడు ఆరాకర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం.. మృతుల్లో చిన్నారులు ఉండటంపై విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు మరోసారి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై ప్రయాణికుల నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు చేశారు.మంత్రుల దిగ్భ్రాంతి కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రులు ఆదేశించారు. ఈ ఘటన జరగడం ఎంతో బాధాకరమని.. మృతుల కుటుంబాలకు మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు సంతాపం తెలిపారు.

# ఇన్ఫర్మేషన్ యాక్ట్‌తో సాధికారత కల్పన



చిత్తూరు: దేశ పౌరులకు సాధికారత కల్పించడమే ఇన్ఫర్మేషన్ యాక్ట్- 2005 ముఖ్య ఉద్దేశమని డీఆర్ఓ కే.మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ప్రత్యేక సమావేశ మందిరంలో ఇన్ఫర్మేషన్ యాక్ట్ -2005 అనే అంశంపై జిల్లా అధికారులతో అవేర్నెస్ ప్రోగ్రాంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీఆర్ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ ప్రజలకు వివిధ ప్రభుత్వ సంస్థల యంత్రాంగాలకు సంబంధిం చిన సమాచారాన్ని తెలుసుకునే హక్కు సమాచార హక్కు చట్టం కల్పించడం జరిగిందని తెలిపారు. సమాచార హక్కుకు సంబంధించిన నియమ నిబంధనలు విధివిధానాలను ఈ చట్టం నిర్దేశిస్తుంది. ఈ చట్టంలో ఆరు భాగాలు 31 సెక్షన్లు ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సహాయ ప్రజా సమాచార అధికారి (ఏపీఐఓ) ప్రజా సమాచార అధికారి (పీఐఓ), అపిలేట్ అధికారి పేర్లను ప్రతీ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే సమాచార హక్కు చట్టానికి సంబంధించి రిజిస్టర్లను నిర్వహించాలని తెలిపారు. గతంలో లేకపోయినా ఇప్పటినుండి అయినా కార్యాలయంలో బోర్డులను, రిజిస్టర్లను పక్కాగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు.అనంతరం రిటైర్డ్ తహసీల్దార్ రఘుపతి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 కింద ఎవరైనా ఏదైనా అడగవచ్చునని, దానికి సంబంధించి ఐదు రోజులలో వివరణ ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ నియంత్రణలోని కార్యాలయాలు సెక్షన్ టు పరిధిలోకి వస్తాయని తెలిపారు. సమాచారం హక్కు చట్టం అనగా రికార్డులు పత్రాలు అభిప్రాయాలు సలహాలు ఉత్తర్వులు డేటా అమలులో ఉన్న మరి చట్టం ప్రకారం ప్రభుత్వ యంత్రాంగం సంపాదించదగిన ఏ ప్రైవేటు సంస్థకు సంబంధించిన సమాచారమైన సెక్షన్ (2) ఎఫ్ కింద వస్తుందని తెలిపారు. పౌర సమాచార అధికారి నుండి నిర్ణీత సమయంలో సమాచారం అందని మరియు పౌర సమాచార అధికారి తీసుకున్న నిర్ణయంతో అసంతృప్తి చెందినవారు ఈ కాల పరిమితి ముగింపు తర్వాత లేక నిర్ణయం అందిన 30 రోజులలో సదరు పౌర సమాచార అధికారికి యంత్రములో సీనియర్ హోదాలో ఉన్న అధికారికి మొదటి అపిల్ను సెక్షన్ 19 (1) కింద అప్పీల్ ను సమర్పించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, సమాచార హక్కు చట్టం 2005 చూస్తున్న అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరకామణి కేసు త్వరలోనే దుష్ట చతుష్టయం జైలుకెళ్లడం ఖాయం



**తిరుపతి, నవంబర్ 29:** తిరుమల పరకామణి కేసుకు సంబంధించి టీడీపీ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి కేసు రాజీ తీర్మానం జరిగిన పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పక్కన కూర్చుని ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోను ఈ సందర్భంగా పట్టాభి బయటపెట్టారు. నిజమైన దుష్ట చతుష్టయం వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, చెవిరెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలే అంటూ కామెంట్స్ చేశారు. చోరీ బయటపడిన ఏప్రిల్ 19 నుంచే ఆ కేసును నీరు గార్చటానికి వీరందరూ పూనుకున్నారని ఆరోపించారు. అందుకే కేసు పెట్టేప్పుడే 379, 381 మాత్రమే పెట్టారని.. సెక్షన్ 409ని ఉద్దేశపూర్వకంగా పెట్టలేదని మండిపడ్డారు.జగన్ మోహన్ రెడ్డికి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన తిరుమల వన్ టౌన్ సీఐ కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. ఏప్రిల్ 29న దొంగతనం బయటపడితే. మే 12న, మే 18న ఆస్తులు రాయించుకున్నారని. మే 30న చార్జిషీట్ వేశారన్నారు. జూన్ 19న టీటీడీ పాలకమండలి సమావేశంలో టేబుల్ అజెండాగా పెట్టారని ఆయన తెలిపారు. చార్జిషీట్ వేయక ముందే ఆస్తులు ఎలా రాయించుకుంటారని ప్రశ్నించారు. పరకామణి చోరీ వెనుక వీరు లేకపోతే... ఇంత త్వరత్వరగా ఎందుకు స్పందించారని నిలదీశారు. టీటీడీ రూల్ నెంబర్ 159 ప్రకారం ఆస్తులు రాయించుకోవాలంటే 30 రోజుల ముందు పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని. అలా ఏమీ జరగలేదని చెప్పుకొచ్చారు. టీటీడీ ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి అయిన వెంటనే లోక్ అదాలత్‌లో రాజీకి తీర్మానం చేశారని పట్టాభి అన్నారు.అలాగే.. భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి ఆస్తులు 2004లో తుడా ఛైర్మన్, 2006లో టీటీడీ ఛైర్మన్ కాక ముందు ఎంత? ఆ తరువాత ఎంత అనే వివరాలను మీడియా సమావేశంలో పట్టాభి వెల్లడించారు. 2004కు ముందు రెండు చిన్న ప్లాట్లు ఉన్న భూమన కరుణాకర్ రెడ్డికి ఆ తరువాత కోట్ల రూపాయలు విలువ చేసే ఎకరాలకు ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భూమన కరుణాకర్ రెడ్డి, అభియనయ్ రెడ్డిల ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తులు కొన్న సంవత్సరాలను చూడమ ంటూ మీడియాకు చూపించారు.అబద్ధాలను తడబడకుండా చెప్పే వైసీపీ స్కూళ్లకు ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రెడ్డి అని... ఆయన శిక్షణలో వీరంతా తడబడకుండా అబద్ధాలు చెప్పటంలో దిట్టలు అయ్యారంటూ ఎద్దేవా చేశారు. పరకామణి కేసులో ఫిర్యాదుదారుడు సతీష్ హత్యవెనుక భూమన పాత్ర ఉందని... నిజాలు బయటకు రాకూడదనే అతన్ని హత్య చేశారని ఆరోపించారు. అతి త్వరలోనే ఘోరానికి పాల్పడిన దుష్టచతుష్టయం జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. 'భూమన నువ్వు నైలు నదిలో ఉన్న ముసళ్లను కాదు... జైలు సెల్‌లో దోమలను, సెల్‌లోని గోడలకు ఉన్న బల్లులను లెక్కిస్తువులే సిద్ధంగా ఉండు' అంటూ పట్టాభి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# హిట్‌మ్యాన్ విధ్వంసం షురూ 3 మ్యాచ్‌లలో 11 రికార్డులు




హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ మరోసారి మైదానంలోకి దిగడానికి సిద్ధమవుతున్నాడు. నవంబర్ 30 నుంచి ప్రారంభమవుతున్న సౌతాఫ్రికా వన్డే సిరీస్‌లో ఓపెనర్‌గా తనదైన శైలిలో రాణించడానికి రోహిత్ సిద్ధంగా ఉన్నాడు. రాంచీలో ఇప్పటికే తీవ్రంగా ప్రాక్టీస్ చేసిన రోహిత్, ఆస్ట్రేలి యాతో జరిగిన గత వన్డే సిరీస్ లాగే ఈ సిరీస్‌లో కూడా మెరుపులు మెరిపించే అవకాశం ఉంది. కేవలం మూడు మ్యాచ్‌ల ఈ వన్డే సిరీస్ రోహిత్ శర్మకు ఎంతో ప్రత్యేకంగా నిలవనుంది. ఎందుకంటే ఈ సిరీస్‌లో ఏకంగా 5 మెయిన్ రికార్డులు, 11 అద్భుతమైన ఘనతలు సాధించే అవకాశం ఉంది.టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రాబోయే సౌతాఫ్రికా వన్డే సిరీస్‌లో ఏకంగా 5 ముఖ్యమైన ప్రపంచ రికార్డులను అధిగమించే అవకాశం ఉంది. ఈ సిరీస్‌లో 98 పరుగులు చేస్తే, రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌లో 20,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాళ్ల జాబితాలో చేరతాడు. అలాగే, వన్డే ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు (351) కొట్టిన పాకిస్తాన్ దిగ్గజం షాహిద్ అఫ్రిది రికార్డును బద్దలు కొట్టడానికి రోహిత్‌కు కేవలం 7 సిక్సర్లు మాత్రమే అవసరం. ఓపెనర్‌గా ఇప్పటివరకు 15,787 పరుగులు చేసిన రోహిత్, మరో 213 పరుగులు చేస్తే 16,000 పరుగుల మార్క్‌ను చేరుకుంటాడు. ముఖ్యంగా ఓపెనర్‌గా క్రిస్ గేల్ (338 సిక్సర్లు) రికార్డును అధిగమించడానికి 8 సిక్సర్లు, ఓపెనర్‌గా అత్యధిక వన్డే సెంచరీలు సాధించిన ఏకైక భారతీయుడిగా నిలవడానికి ఒక సెంచరీ అవసరం.ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ స్వదేశంలో, సౌతాఫ్రికాపై అనేక అరుదైన ఘనతలు సాధించగలడు. సౌతాఫ్రికా పై మరో 27 పరుగులు చేస్తే, ఆ జట్టుపై 2,000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేస్తాడు. అలాగే ఈ జట్టుపై అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డుకు మరో 7 సిక్సర్లు దూరంలో ఉన్నాడు. భారత గడ్డపై వన్డే ఫార్మాట్‌లో 5,000 పరుగులు పూర్తి చేయడానికి రోహిత్‌కు 133 పరుగులు అవసరం. ఈ ఘనత సాధించిన మూడో భారతీయ ఆటగాడు అవుతాడు.హిట్ మ్యాన్ జట్టు విజయాలలో కూడా తన మార్క్ చూపించబోతున్నాడు. భారత్ గెలిచిన అంతర్జాతీయ మ్యాచ్‌లలో 12,000 పరుగులు పూర్తి చేయడానికి అతనికి కేవలం 30 పరుగులు అవసరం. ఈ ఘనత సాధించిన తొలి ఆసియా ఓపెనర్ అవుతాడు. అంతేకాకుండా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాలపై వన్డేల్లో 5,000 పరుగులు పూర్తి చేయడానికి రోహిత్ 36 పరుగులు దూరంలో మాత్రమే ఉన్నాడు. ఈ రికార్డులన్నీ ఈ సిరీస్‌ను రోహిత్ శర్మకు ఒక చారిత్రక ఘట్టంగా మార్చనున్నాయి.

# ఈక్విటీగా రీట్స్ పునఃవర్గీకరించిన సెబీ




రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (రీట్స్)ను ఈక్విటీ సంబంధిత సాధనాలుగా శుక్రవారం మార్కెట్ రెగ్యులేటర్ సెబీ పునఃవర్గీకరించింది. వచ్చే ఏడాది మొదలు ఈ మార్పు అమల్లోకి రానున్నది. మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్), స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఎస్ఐఎఫ్‌లు) ద్వారా మరింత ఎక్కువమంది రీట్స్ పెట్టుబడుల్లో భాగం కావాలన్న లక్ష్యమే సెబీ నిర్ణయం వెనుక కనిపిస్తున్నది. అయినప్పటికీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (ఇన్విట్స్) మాత్రం హైబ్రిడ్ సాధనాలుగానే కొనసాగనున్నాయి. 'జనవరి 1, 2026 నుంచి మ్యూచువల్ ఫండ్స్, స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ ద్వారా రీట్స్‌లోకి వెళ్లే పెట్టుబడులు.. ఈక్విటీ సంబంధిత సాధనాల్లోకి వచ్చిన పెట్టుబడులుగానే పరిగణిస్తారు' అని ఓ తాజా సర్క్యులర్‌లో సెబీ పేర్కొన్నది.కాగా, డిసెంబర్ 31దాకా డెట్ స్కీములు, ఎస్ఐఎఫ్ వ్యూహాల ద్వారా వచ్చే రీట్ పెట్టుబడులకు జనవరి 1 నుంచి వచ్చే మార్పు నుంచి మినహాయింపు ఉండనున్నది. ఈ పెట్టుబడులను ప్రస్తుత నిబంధనల ప్రకారమే చూస్తామని సెబీ వెల్లడించింది. అయితే ఏఎంసీలు మార్కెట్ పరిస్థితులనుబట్టి, మదుపరుల ప్రయోజనాల ఆధారంగా క్రమేణా ఆ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. ఈ మేరకు అప్‌డేట్ అయిన స్క్రిప్ వర్గీకరణ జాబితాను మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ యాంఫీ తమ భాగస్వాములందరికీ తెలియజేయనున్నది. ఇక వచ్చే ఏడాది జూలై 1 నుంచి ఈక్విటీ సూచీలకు రీట్స్ కూడా తోడవనున్నాయన్న సంగతి విదితమే.సామాజిక మాధ్యమాల్లో.అన్ని రెగ్యులేటెడ్ సంస్థలు, వారి ఏజెంట్లు తమతమ సామాజిక మాధ్యమాల్లోని హోమ్ పేజీపై నమోదిత పేరు, రిజిస్ట్రేషన్ నెంబర్లను తప్పకుండా ప్రముఖంగా చూపాలని సెబీ స్పష్టం చేసింది. కొన్ని అక్రమాలకు దారితీస్తుండటంతోనే ఈ మేరకు ఆయా సంస్థలకు సూచించింది. సోషల్ మీడియాపై వచ్చే సమాచారం సెబీ రెగ్యులేటెడ్ వ్యక్తులదా? లేక అన్‌రిజిస్టర్డ్ వ్యక్తులదా? అని తెలుసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించే సెబీ ఈ ప్రతిపాదనల్ని చేసినట్టు చెప్తున్నారు. ఇన్వెస్టర్లు తప్పుదోవపట్టకుండా కూడా ఇది పనికొస్తుందని సెబీ భావిస్తున్నది. ఇక మదుపరుల ప్రయోజనాలకు పెద్దపీట వేయడంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా సెబీ తెలిపింది.డ్రోన్‌ఆచార్యపై నిషేధంఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ప్రొసీడింగ్స్ దుర్వినియోగం, మోసపూరిత కార్పొరేట్ ప్రకటనలకుగాను డ్రోన్‌ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ (డీఏఐఎల్), దాని ప్రమోటర్లు, మరికొందరిని సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి రెండేండ్లదాకా సెబీ నిషేధించింది. అంతేగాకుండా రూ.75 లక్షలదాకా జరిమానాలనూ విధించింది. కంపెనీ ప్రమోటర్లుగానేగాక, ఎండీగా ఉన్న ప్రతీక్ శ్రీవాత్సవ, సీఎఫ్‌వోగా ఉన్న నిఖితా శ్రీవాత్సవపై రూ.20 లక్షల చొప్పున ఫైన్ పడింది. ఇక డీఏఐఎల్‌తోపాటు , ఇన్‌స్టాఫిన్ ఫైనాన్షియల్ అడ్వైజర్స్ ఎల్‌ఎల్‌పీ, సందీప్ ఘూటేలపై రూ.10 లక్షల చొప్పున జరిమానా వేసింది. మరో రూ.5 లక్షల ఫైన్ మైక్రో ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సెబీ విధించింది. 2022 డిసెంబర్ 23న బీఎస్ఈ ఎస్ఎంఈ వేదికపై డీఏఐఎల్ ఈక్విటీ షేర్లు నమోదయ్యాయి. ఐపీవో ద్వారా రూ.33.96 కోట్లను ఇన్వెస్టర్ల నుంచి ఈ సంస్థ సమీకరించింది. అయితే మదుపరులు షేర్లను కొనేందుకు తప్పుడు ప్రకటనలు ఇచ్చారని, తద్వారా లేని డిమాండ్‌ను సృష్టించారని సెబీ అంటున్నది.

# మరోసారి విఫలమైన అభిషేక్ శర్మ పంజాబ్ ఓటమి



ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్ అభిషేక్ శర్మ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025)లో మరోసారి విఫలమ య్యారు. పంజాబ్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న అభిషేక్ శర్మ.. వరుసగా రెండవ మ్యాచ్‌లో బ్యాటింగ్‌తో ఆకట్టు కోలేక పోయాడు. శుక్రవారం (నవంబర్ 28) హైద రాబాద్‌లోని జింఖానా మైదానంలో హర్యానాతో జరిగిన మ్యాచ్ లో.. 208 పరుగుల లక్ష్య ఛేదనలో అతను భారీ స్కోర్ చేయాల్సి ఉండగా కేవలం 6 పరుగులకే ఔటయ్యాడు. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే..దేశవాళీ టి20 క్రికెట్ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025లో హర్యా నా జట్టు 'సూపర్ ఓవర్'లో పంజాబ్‌పై విజయం సాధించింది. పంజాబ్ కెప్టెన్ అభిషేక్ శర్మను విజయవంతంగా అడ్డు కున్న హర్యానా జట్టు ఈ టోర్నీలో తొలి విజ యాన్ని ఖాతాలో వేసుకుంది. 'సూపర్ ఓవర్' లో తొలు త బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ జట్టును హర్యానా పేస్ బౌలర్ అన్షుల్ కంబోజ్ హడలెత్తిం చాడు. మూడు బంతుల్లో ఒక పరుగు మాత్రమే ఇచ్చి అభిషేక్ శర్మ (0), సాన్‌వీర్ సింగ్ (0)లను అవుట్ చేశాడు. దీంతో రెండు పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హర్యానా తొలి బంతికే నిషాంత్ (4 నాటౌట్) ఫోర్ కొట్టడంతో విజయం సాధించి ంది.అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన హర్యానా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. కెప్టెన్ అంకిత్ కుమార్ (26 బంతుల్లో 51), నిశాంత్ (32 బంతుల్లో 61) అర్ధశతకాలతో రాణించారు. పంజాబ్ బౌలర్లలో అశ్వని కుమార్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి సరిగ్గా 207 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్ కు వెళ్లింది. పంజాబ్ బ్యాటర్లలో ఓపెనర్ అభిషేక్ శర్మ (6) విఫలం కాగా... అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (37 బంతుల్లో 81) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, యుజువేంద్ర చహల్, సామంత్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్ లోనే రెండుసార్లు అభిషేక్‌ను అవుట్ చేయడంతో పాటు పరుగులు కట్టడి చేసిన హర్యానా బౌలర్ అన్షుల్ కంబోజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# కాస్త పెట్టుబడి పెట్టగలిగితే భారీ డిమాండ్



మీ దగ్గర రూ.5 నుంచి రూ.10 లక్షల పెట్టుబడి పెట్టే అంత సామర్థ్యం ఉంటే.. మంచి డిమాండ్ ఉన్న ఓ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. చాలా మంది దగ్గర డబ్బు ఉంటుంది. కానీ, ఏ బిజినెస్ చేయాలో అవగాహన ఉండదు. దాదాపు ప్రతి పనికి అనుభవం ఉండాలి. ఆ పనిలో ఒక స్థాయికి చేరుకున్న తర్వాత వ్యాపారం చేయాలంటారు. కానీ, కొన్ని వ్యాపారాలకు అలాంటి అనుభవం అవసరం లేదు. అందులో ఒకటి సెంట్రింగ్ బిజినెస్.నిర్మాణ రంగం ఎప్పుడూ మూడు పువ్వులు ఆరు గాయాలుగా కళకళలాడుతూ ఉంటుంది. ఆ రంగంలో ఒక భాగంగా ఉండే సెంట్రింగ్ చేస్తూ రెండు చేతులా సంపాదించుకోవచ్చు. పైగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు కూడా లబ్ధిదారులకు మంజూరు కావడంతో దాదాపు ప్రతి చోటా కొత్త ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. కొత్తగా సెంట్రింగ్ బిజినెస్ మొదలు పెట్టాలంటే ఇదే సరైన సమయం. ఎందుకంటే ఇప్పటికే ఉన్న సెంట్రింగ్ సెక్టార్ డిమాండ్‌ను తీర్చలేకపోతుంది. సెంట్రింగ్ లేక చాలా ఇళ్ల నిర్మాణం ఆలస్యం అవుతోంది.అందుకే ఓ రూ.5 లక్షలతో నాలుగు గదుల ఇంటికి సరిపడా సెంట్రింగ్ మెటీరియల్ (ఐరన్ షీట్లు, పిల్లర్ బాక్సులు, కర్రలు) కొనుగోలు చేసి, ఓ మంచి సెంట్రింగ్ మేస్త్రీ, కొంత మంది హెల్పర్స్‌ను మాట్లాడుకొని.. సెంట్రింగ్ బిజినెస్ మొదలుపెట్టొచ్చు. మీరు చేయాల్సిందల్లా.. ఇంటి యజమానితో కాంట్రా క్ట్ మాట్లాడు కోవడం, మేస్త్రీ, హెల్పర్స్‌కు రోజువారి వేతనాలు ఇస్తే సరిపోతుంది. కొన్ని నెలల్లోనే మీ పెట్టుబడి వచ్చేసి, ఆ తర్వాత లాభాలు పొందవచ్చు. పైగా మీరు కొన్న సెంట్రింగ్ మెటీరియల్ పాడైయ్యేది కాదు. ముందు ఒక ఇంటికి సరిపడ మెటీరియల్ కొని, ఆ తర్వాత వచ్చే రాబడితో మెటీరియల్ పెంచుకుంటూ పోతే సెంట్రింగ్ సామ్రాజ్యాన్ని స్థాపించవచ్చు.

# గంభీర్ ఎమోషనల్ అయితే కష్టమే



సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0–2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా దిగ్గజ ఆటగాడు ఏబీ డివిలియర్స్, రవిచంద్రన్ అశ్విన్‌తో తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆటగాడిగా గంభీర్ ఎమోషనల్ అవతార్ తనకు తెలుసని, కోచ్‌గా కూడా డ్రెస్సింగ్ రూంలో అదే భావోద్వేగాలను కొనసాగిస్తే అది జట్టుకు మంచిది కాదని డివిలియర్స్ బాంబ్ పేల్చారు. సౌతాఫ్రికా తరపున ఆడిన గొప్ప ఆటగాళ్లలో ఒకరైన ఏబీ డివిలియర్స్, కోచ్‌గా గౌతమ్ గంభీర్ నాయకత్వ శైలి గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారత జట్టు గురించి చెప్పాలంటే ఇది నిజంగా కష్టం. నాయకత్వ విషయంలో (గౌతమ్ గంభీర్) ఎలా ఉంటారో నాకు తెలియదు. ఆటగాడిగా అతను చాలా ఎమోషనల్ వ్యక్తి అని నాకు తెలుసు. ఒకవేళ డ్రెస్సింగ్ రూమ్‌లో కోచ్‌గా కూడా అతను అదే విధంగా ఎమోషనల్‌గా ఉంటే, అది సాధారణంగా జట్టుకు మంచిది కాదు" అని డివిలియర్స్ అన్నారు.అయితే తెరవెనుక గంభీర్ ఎలాంటి కోచ్ లేదా నాయకుడు అనే విషయం తనకు తెలియదని, ఏది సరైనది, ఏది తప్పు అని చెప్పలేనని కూడా డివిలియర్స్ స్పష్టం చేశారు. సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0–2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0–2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కొంతమంది ఆటగాళ్లకు మాజీ ఆటగాడు కోచ్‌గా ఉండటం సౌకర్యంగా ఉంటుంది, మరికొందరికి ఆటకు సంబంధం లేని అనుభవజ్ఞుడైన కోచ్ కంఫర్ట్‌గా ఉంటారని ఆయన వివరించారు. రవిచంద్రన్ అశ్విన్, గంభీర్, సౌతాఫ్రిక – కోచ్ శుక్రి కాన్రాడ్?ల విభిన్న కోచింగ్ శైలులే సిరీస్ ఫలితాన్ని ప్రభావితం చేశాయా అని డివిలియర్స్‌ను అడిగారు. "ఇది కష్టమైన ప్రశ్న, ఎందుకంటే నేను శుక్రి కింద ఎప్పుడూ ఆడలేదు అలాగే గౌతమ్ గంభీర్, మోర్నే మోర్కెల్, ర్యాన్ టెన్ డోస్చేట్ ఉన్న భారత డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా నేను లేను. టీమ్‌లో అది గొప్పగా కనిపిస్తుంది, కానీ తెరవెనుక పరిస్థితి ఎలా ఉందో నాకు తెలియదు" అని డివిలియర్స్ చెప్పారు.తాను గ్యారీ కిర్‌స్టన్ వంటి మాజీ ఆటగాడి కింద ఆడటం చాలా ఇష్టమని, ఇది కొందరు ఆటగాళ్లకు ఉత్సాహం ఇస్తుందని డివిలియర్స్ తెలిపారు. భారత జట్టు అన్ని విభాగాల్లో పదేపదే తప్పులు చేయడంతో సౌతాఫ్రికా చేతిలో ఘోరంగా ఓటమి పాలైంది. ఈ ఓటమి నేపథ్యంలో గౌతమ్ గంభీర్ కోచింగ్ శైలి, జట్టు ఎంపికపై నిరంతరంగా విమర్శలు కొనసాగుతున్నాయి.

# క్రెడిట్ కార్డ్ స్కామ్‌తో పోగొట్టుకున్న డబ్బులు పొందడం ఎలా




డిజిటల్ చెల్లింపులు పెరగడం, రోజువారీ ఖర్చుల కోసం ఎక్కువ మంది కార్డులపై ఆధారపడటం వలన క్రెడిట్ కార్డ్ స్కామ్‌లు సర్వసాధారణం అయిపోతున్నాయి. చాలా మంది తమ డబ్బును నష్టపోతున్నారు. అలాంటి సమయాల్లో ఆర్బీఐ నిబంధనలు అనుసరిస్తూ.. కొన్ని పద్ధతులు పాటిస్తే పోగొట్టుకున్న డబ్బు తిరిగి మీ చేతికి వచ్చే అవకాశం ఉంది. ఇంతకీ ఏం చేయాలంటే.కార్డ్‌ను వెంటనే బ్లాక్ చేయండి క్రెడిట్ కార్డ్ స్కామ్ జరిగిందని మీరు గమనిస్తే ఫస్ట్ చేయాల్సిన పని తదుపరి నష్టాన్ని ఆపడం. మీరు అనుమానాస్పద లావాదేవీని చూసిన వెంటనే మీ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయండి. మీరు దీన్ని బ్యాంక్ మొబైల్ యాప్, నెట్ బ్యాంకింగ్ పేజీ లేదా 24ఐ7 కస్టమర్ కేర్ నంబర్ ద్వారా సులభంగా చేయవచ్చు.ఫిర్యాదు దాఖలు చేయండి కార్డ్ బ్లాక్ చేసిన తరువాత మోసపూరిత లావాదేవీ గురించి మీ బ్యాంకుకు తెలియజే యండి. చాలా బ్యాంకులు వివాద ఫారమ్ నింపమని మిమ్మల్ని అడుగుతాయి. ఈ ఫారమ్‌లో సాధారణంగా లావాదేవీ మొత్తం, తేదీ, , మీరు చెల్లింపును ఆమోదించలేదని నిర్ధారించే రాతపూర్వక ప్రకటన వంటి వివరాలు అవసరం. దర్యాప్తు ప్రారంభించడానికి ఈ దశ చాలా అవసరం.అన్ని అధికారిక ప్లాట్‌ఫామ్‌లపై ఫిర్యాదులు చేయండిమీ కేసును బలోపేతం చేయడానికి, మీ ఫిర్యాదును అన్ని అధికారిక మార్గాల్లో నమోదు చేయండి. ఇందులో బ్యాంక్ కస్టమర్ కేర్, ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, మీ సమీప పోలీస్ స్టేషన్‌లో అధికారిక నమోదు చేయండి. క్రెడిట్ కార్డ్ మోసాల వల్ల డబ్బు పోతే, %=దీ×% నిబంధనల ప్రకారం దాన్ని తిరిగి పొందవచ్చు. వెంటనే కార్డును బ్లాక్ చేసి, బ్యాంకుకు ఫిర్యాదు చేయండి. అనంతరం %=దీ×% ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, పోలీసులకు తెలియజేయండి. అన్ని లావాదేవీ రికార్డులను భద్రపరచడం ద్వారా మీ డబ్బును తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయి.సమయం, తేదీ, మొత్తం, మోసం ఎలా జరిగింది వంటి వివరాలను అందించడం వలన వేగవంతమైన చర్య తీసుకోవడానికి సహాయపడుతుంది.ప్రతి రికార్డును సేవ్ చేయండిమోసానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని సేవ్ చేయండి. ఇందులో టెక్స్ట్ అలర్ట్‌లు, కాపీలు, లావాదేవీ స్క్రీన్‌షాట్‌లు, బ్యాంకుతో ఇమెయిల్‌లు ఉంటాయి. ఈ రికార్డులు మీ క్లెయిమ్‌కు మద్దతు ఇవ్వడంలో, బ్యాంక్ నిబంధనలు, నియమాలను బట్టి మీ డబ్బును తిరిగి పొందడంలో సహాయపడతాయి.

# నా మాట ముక్కుసూటిగా ఉంటుంది
# బాలకృష్ణ పవర్ ఫుల్ స్పీచ్



టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో 'అఖండ 2: తాండవం' ఒకటి. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిదే. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్, పోస్టర్లు అన్నీ అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఇప్పుడు ఈ ప్రమోషన్స్ లో భాగంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ వేదికగా మాసివ్ తాండవం టీజర్ రిలీజ్ చేశారు. ఇందులో బాలయ్య లుక్స్, గెటప్, డైలాగ్స్, తమన్ బీజీఎమ్ హైలెట్ అయ్యాయి. అతను చెడుతో పోరాడడు, దానిని నాశనం చేస్తాడు అంటూ వచ్చిన నిమిషం నిడివి ఉన్న ఈ వీడియో అలరిస్తోంది. ఈ సినిమా ప్రీరిలీజ్ వేడుకను శుక్రవారం కూకట్ పల్లిలో నిర్వహించారు మేకర్స్.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. "దైనందన కార్యక్రమాల్లో పడిపోయి నిత్యవసర వస్తువులతో పాటు సినిమాను కూడా ఎంచుకున్నాడు ప్రేక్షకుడు. అలాంటి సినిమా బాగుండాలి.. చలనచిత్ర పరిశ్రమలో ఉన్న పెద్దలు దీని గురించి ఆలోచించాలి. సినిమాకు భాష తేడా గానీ, ఆడమగ తేడా లేదు. కొన్ని తప్పులు చేసాను.. అప్పుడు తెలుసుకున్నాను ఆత్మను పట్టుకోవాలని. నన్ను అర్థం చేసుకునే దర్శకులతో పని చేస్తున్నాను. అది కూడా మీ కోసమే. మంచి సినిమా చేయాలి. 2021లో అఖండ ఇచ్చారు.. ప్రపంచం అంతా భయపడుతున్న సమయంలో అఖండ సినిమాను విడుదల చేసారు.. థియేటర్‌కే రారు అన్నపుడు ఆ సినిమాను ఘనవిజయం అందించారు. మంచి సినిమా వస్తే ఎప్పుడూ ఆదరిస్తారని అఖండతో నిరూపించారు. శివుడి తోడుగా చెప్తున్నాను.. ఆ త్రినేత్రుడి వీక్షణ సృష్టి నాలోకి వచ్చింది.. ఆయన త్రిశూలం నా ఆయుధానికి శక్తి శౌర్యమే ఉంటుంది.. మీరే చూస్తారు రేపు సినిమా. బోయపాటి శ్రీనుతో సినిమా చేయాలనుకుంటే మూడే నిమిషాలు మాట్లాడుకుంటాం. మాది సినిమా కాదు.. యజ్ఞం. నటన అంటే అరవడం, ఏడవడం కాదు.. యాక్టింగ్ అంటే ఇంకో ఆత్మలోకి ప్రవేశించడం. నేను పాదరసం లాంటోన్ని.. దేనికైనా ఛాలెంజ్. నా మాట ముక్కుసూటిగా ఉంటుంది.. ఎన్నో పండగలు చేసుకోబోతున్నాం ఈ సినిమాకు.. అన్ని ప్రాంతాల్లో కూడా. అప్పుడు అందరూ రండి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు.మొన్న యుపీ సిఎం యోగి ఆదిత్యనాథ్ గారిని కలిస్తే 15 నిమిషాలు చూసి అభినందించారు. సనాతన ధర్మం గురించి చాలా బాగా చెప్పారన్నారు. సనాతన ధర్మం శక్తిని, పరాక్రమాన్ని చూపించాం ఈ సినిమాలో. ఛత్రపతి శివాజీ సైన్యంలో కూడా అఘోరాలు ఉండేవాళ్లు. సరిహద్దును కాపాడటానికి సైనికులు ఉంటే.. ధర్మాన్ని కాపాడటానికి ఉన్నవాళ్లే అఘో రాలు. బాలయ్య సినిమా అంటే ఉగాది పచ్చడి.. అన్ని ఉండాలి. థమన్ ఈ సినిమాకు బలం. అఖండలో పిల్లలు, ప్రకృతి జోలికి వస్తే దేవుడు ఆవహిస్తాడు.. ఇవన్నీ మితిమీరితే మనిషే దైవాన్ని ఆవహించుకుంటాడు.. ఇదే ఈ సినిమా కథ. విజయాలకు పొంగిపోను.. అపజయాలకు .. నా అభిమానులు నా వెన్నంటే ఉన్నారు. జీవహింస చేయకండి.. ఫ్యాన్స్ మీకే చెప్తున్నాను. వాటికి కూడా జీవించే హక్కు ఉంటుంది." అని అన్నారు.

# మెగా హీరోల సినిమాలతో బిజీగా టాప్ డైరెక్టర్



టాలీవుడ్ ఇప్పుడు భారతీయ సినిమాలో అతి పెద్ద శక్తిగా మారింది. బాహుబలి, ఆర్ఆర్ఆర్, పుష్ప, కల్కి 2898 ఏడీ వంటి సినిమాలతో తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోం ది. ఈ పాన్-ఇండియా విజయాలు కేవలం నటీనటులకే కాదు, దర్శకులకూ భారీ ఫాలోయింగ్‌ను తెచ్చిపెట్టాయి. రాజమౌళి, సుకుమార్, ప్రశాంత్ వర్మ, నాగ అశ్విన్ వంటి దర్శకుల పేరు ఇప్పుడు దేశవ్యాప్తంగా బ్రాండ్‌లా మారింది.వారి స్టోరీ టెల్లింగ్, టెక్నికల్ బ్రిలియన్స్, భారీ విజువల్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఫలితంగా తెలుగు దర్శకులు ఇప్పుడు పాన్-ఇండియా స్థాయిలో అత్యంత డిమాండ్‌లో ఉన్న టాలెంట్‌గా ఎదిగా రు. స్టార్? హీరోల సినిమాలతో బిజీబిజీగా ఉన్నారు.అయితే టాలీవుడ్‌లో ఒక డైరెక్టర్ డైరీ చాలా ఆసక్తికరంగా ఉంది. ఆ డైరీలో మెగా ఫ్యామిలీ హీరోల పేర్లతో మాత్రమే 2030 వరకు దాదాపు పదేళ్ల షెడ్యూల్ ఇప్పటికే లాక్ అయిపోయింది. ఒక్కో ప్రాజెక్ట్ మధ్య రెండు నుంచి మూడేళ్ల గ్యాప్‌తో, ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ టెంప్లేట్‌ను అనుసరిస్తూ, ఈ దర్శకుడు మెగా ఫ్యామిలీతో దీర్ఘకాలిక బాండ్ ఏర్పరచుకున్నాడు. ఇంతకీ ఎవరా డైరెక్టర్?? లెక్కల మాస్టారుగా పేరుగాంచిన దర్శకుడు సుకుమార్? .2018లో రామ్ చరణ్‌తో మొదలైన సుక్కు-మెగా బంధం రంగస్థలం ద్వారా పాన్-ఇండియా గుర్తింపు సాధించింది. ఆ తర్వాత అల్లు అర్జున్‌తో పుష్ప: ది రైజ్ (2021), పుష్ప 2: ది రూల్ (2024) సిరీస్ ద్వారా భారతీయ సినిమా బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. ఇప్పుడు మూడు కొత్త ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. రామ్ చరణ్‌తో కొత్త చిత్రం మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం, రంగస్థలం కంటే భారీ స్థాయిలో తెరకెక్క నుంది.అల్లు అర్జున్‌తో పుష్ప 3: రాంపేజ్ 2027లో షూటింగ్ ప్రారంభ ం, స్టోరీ రెడీ అయ్యిందని టాక్?. అల్లు అర్జున్‌తో మరో ఒరిజినల్ స్క్రిప్ట్ పుష్ప సిరీస్ తర్వాత వరుసగా రెండో ప్రాజెక్ట్ చేయనున్నారని తెలుస్తోంది. ఈ విషయంపై మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, 'సుకుమార్? డైరీలో మెగా హీరోల ప్రాజెక్టులు దాదాపు పదేళ్ల పాటు లాక్ అయ్యాయి. ప్రతి స్క్రిప్ట్ ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టిస్తుంది' అని క్లారిటీ ఇచ్చారు. అంటే మరో ఐదేళ్లు మెగా అభిమానులు వరుస విజయాలు సెలబ్రేట్? చేసుకునేందుకు రెడీ అయిపోవచ్చన్నమాట!

# అతడితోనే నా ఫస్ట్ కిస్



ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా రాజు వెడ్స్ రాంబాయి. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ చిన్న సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ హిట్ టాక్ తో సత్తా చాటుతుంది. ఇందులో కథానాయికగా నటించి అందరి దృష్టిని ఆకర్షించింది తేజస్వి రావు. ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అట్రాక్షన్ హీరోయిన్?గా ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. రాజు వెడ్స్ రాంబాయి.. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా. ఇందులో రాంబాయి పాత్రలో నటించి అందరి దృష్టిని ఆకర్షించిన హీరోయిన్ తేజస్వి రావు. సహజ సౌందర్యం.. అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ.రాజు వెడ్స్ రాంబాయి.. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా. ఇందులో రాంబాయి పాత్రలో నటించి అందరి దృష్టిని ఆకర్షించిన హీరోయిన్ తేజస్వి రావు. సహజ సౌందర్యం.. అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ.ఇటీవలే కమిటీ కుర్రోళ్లు సినిమాలో మెప్పించింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సిని మాతో మరోసారి అందర్నీ అలరించింది. అంతకు ముందు షార్ట్ ఫిల్మ్స్, రీల్స్ ద్వారా సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది సెన్సేషన్ అయ్యింది. ఇటీవలే కమిటీ కుర్రోళ్లు సినిమాలో మెప్పించింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో మరోసారి అందర్నీ అలరించింది. అంతకు ముం దు షార్ట్ ఫిల్మ్స్, రీల్స్ ద్వారా సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది సెన్సేషన్ అయ్యింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తేజస్విని.. తన ఫస్ట్ కిస్ గురించి చెప్పింది. ఫస్ట్ క్లాస్ లో తన పక్కన కూర్చొన్న అబ్బాయి ఎరేజర్ కింద పడేశాడని.. అది తీయమని తనను అడిగాడని.. ఎరేజర్ తీద్దామని బెంచ్ కిందకు దిగానని.. అప్పుడు అతడు సైతం బెంచ్ కిందకు వచ్చి బుగ్గ మీద కిస్ చేశాడని తెలిపింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తేజస్విని.. తన ఫస్ట్ కిస్ గురించి చెప్పింది. ఫస్ట్ క్లాస్ లో తన పక్కన కూర్చొన్న అబ్బాయి ఎరేజర్ కింద పడేశాడని.. అది తీయమని తనను అడిగాడని.. ఎరేజర్ తీద్దామని బెంచ్ కిందకు దిగానని.. అప్పుడు అతడు సైతం బెంచ్ కిందకు వచ్చి బుగ్గ మీద కిస్ చేశాడని తెలిం ంది.అప్పుడు అది క్యూట్ మూమెంట్ అని.. అప్పటికీ అది కిస్ అని కూడా తనకు తెలియదని తెలిపింది. ప్రస్తుతం తేజస్వి రావు చేసిన కామె ంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతుం డగా.. నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు. అసలు ఫస్ట్ క్లాస్ లోనే ఇలాంటి ఘటన జరిగిందా.. ? అది ఇంకా గుర్తుందా అంటూ రియాక్ట్ అవుతున్నారు. అప్పుడు అది క్యూట్ మూమెంట్ అని.. అప్పటికీ అది కిస్ అని కూడా తనకు తెలియదని తెలిపింది. ప్రస్తుతం తేజస్వి రావు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతుండగా.. నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు. అసలు ఫస్ట్ క్లాస్ లోనే ఇలాంటి ఘటన జరిగిందా.. ? అది ఇంకా గుర్తుందా అంటూ రియాక్ట్ అవుతున్నారు. తేజస్వి రావు.. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా పాపులర్ అయిన ఈ అమ్మాయి.. కమిటీ కుర్రోళ్లు సినిమాతో వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో కథానాయికగా ప్రశంసలు అందుకుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. తేజస్వి రావు.. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా పాపులర్ అయిన ఈ అమ్మాయి.. కమిటీ కుర్రోళ్లు సినిమాతో వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో కథానాయికగా ప్రశంసలు అందుకుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది.

# ఒక్క కిస్‌కు కోటిరూపాయలు అందుకున్న బ్యూటీ

సినిమాల్లో రొమాంటిక్ సీన్స్, లిప్ లాక్ సీన్స్ అనేవి చాలా కామన్ అయ్యాయి. ఒకప్పుడు సినిమాలో రొమాంటిక్ సీన్స్ కనిపిస్తే ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇప్పుడు సినిమాలో అవి తప్పని సరిగా ఉంటున్నాయి. ఏ కంటెంట్ సినిమా అయినా సరే లిప్ లాక్స్, రొమాంటిక్ సీన్స్ అనేవి చాలా కామన్ అయ్యాయి.. అయితే ఓ హీరోయిన్ లిప్ లాక్ సిన్ కోసం ఏకంగా కోటిరూపాయలు అందుకుందట. ఒక్క కిస్ సీన్ కోసం ఆమెకు ఏకంగా కోటి రూపాయిలు ఇవ్వడానికి నిర్మాతలు కూడా ఓకే చెప్పారట. అప్పటిలో ఆ వార్త పెద్ద చర్చమశనీయం అయ్యింది. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరు.? ఎందుకు ఆమెకు కోటి రూపాయిలు ఆఫర్ చేశారు ది చూద్దాం.!ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్‌లాంటి స్టార్ హీరోలతో సినిమాలు. ఇప్పుడు ఆఫర్స్ కోసం ఎదురుచూపులు బాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు అగ్ర హీరోయిన్లుగా కొనసాగినవారిలో మాధురీ దీక్షిత్ ఒకరు. ఈ అందాల ముద్దుగుమ్మను దేశవ్యాప్తంగా అభిమా నులున్నారు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ఇండస్ట్రీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ఇప్పుడు బుల్లితెరపై సందడి చేస్తుంది. ఈ క్రమంలో తాజాగా మాధురీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఆమె ఓ సినిమాలో చేసిన లిప్ లాక్ సీన్ ఖరీదు గురించి నెట్టింట చర్చ జరిగింది.రూ. 5 కోట్లు పెడితే.. రూ.60 కోట్ల కలెక్షన్లుఒక్క సినిమా కూడా చేయలేదు కానీ ఊపేస్తోంది.. సోషల్ మీడియా సెన్సేషన్ ఈ భామ1988లో థియేటర్లలో సూపర్ హిట్ అయిన దయావన్ సినిమాలో వినోద్ ఖన్నా, మాధురీ దీక్షిత్ జంటగా నటించారు. ఇందులో హీరోహీరోయిన్లు మధ్య ఓ లిప్ లాక్ సీన్ ఉంది. ఈ సన్నివేశం అప్పట్లో పెద్ద రచ్చ చేసింది. ఎందుకంటే అప్పటికే మాధురీ స్టార్ హీరోయిన్ కూడా. అలాంటి అగ్ర కథానాయిక ఏ కారణంతో ముద్దు సీన్ లో నటించాల్సి వచ్చిందా అని సందేహాలు వ్యక్తమయ్యాయి. గతంలో దీని పై స్పందించిన మాధురీ ఆసక్తికర వియాలను పంచుకున్నారు. "నేను ఆ సన్నివేశంలో నటించాల్సి ఉండకూడదు. ముఖ్యమైనది కాకపోయినా సరే ఆ సీన్ పెట్టారనిపిస్తుంది. నేను దానికి నో చెప్పి ఉండాల్సింది. " అని చెప్పుకుకొచ్చారు. ఈ సినిమాలో నటించేందుకు మాధురీ దీక్షిత్ భారీ మొత్తంలో అప్పట్లోనే కోటి రూపాయాల రెమ్యునరేషన్ ఇచ్చారని.. అందుకే ఆమె నో చెప్పలేకపోయిందని టాక్ వినిపించింది. ఈ సన్నివేశంతోపాటు.. లిప్ లాక్ చేసినందుకు ఆమెకు అప్పట్లోనే కోటి రూపాయాలు ఇచ్చారని సమాచారం. అప్పుడు ఇదే విషయం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమా తర్వాత ఆమె ఇకపై కిస్ సీన్స్ చేయకూడదని ఫిక్స్ అయ్యారట.



# నాగచైతన్య ఎలాంటి వాడనేది అప్పుడే తెలుసుకున్నాను!



అక్కినేని ఫ్యామిలీ అంటే బయటి నుంచి చూస్తే పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఫోటో ఫ్రేమ్. నాగార్జున, అమల, చైతన్య, అఖిల్%–% నలుగురూ కలిసి నవ్వుతూ, ఫెస్టివల్స్ సెలబ్రేట్ చేసుకుంటూ, ఒకరికొకరు సపోర్ట్ చేస్తూ ఉంటారు. కానీ ఆ ఫోటో ఫ్రేమ్ వెనుక ఎంతో భావోద్వేగ గాయం, గిల్ట్, సమయం, ప్రేమ ఉందనేది అక్కినేని అమల ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు.అమల నాగచైతన్య గురించి మాట్లాడుతూ.. 'చైతన్య చిన్నతనం నాకు అంతగా తెలీదు. వాళ్ల అమ్మ చెన్నైలో ఉండేది, అతను అక్కడే పెరిగాడు. హైదరాబాద్‌కు కాలేజీ కోసమే వచ్చాడు. చిన్నప్పటి నుంచి కాంటాక్ట్‌లో ఉన్నాం కానీ%–% నిజంగా అతన్ని తెలుసుకున్నది తను పెద్దయ్యి హైదరాబాద్‌లో స్థిరపడ్డాకే!' అని చెప్పుకొచ్చింది. 1990లో నాగార్జున-లక్ష్మి విడాకుల తర్వాత చైతన్య తల్లితోనే చెన్నైలో పెరిగాడు. 1992లో అమలా నాగార్జునతో పెళ్లి చేసుకున్నారు. వారికి 1994లో అఖిల్ పుట్టాడు.'చైతన్య ఒక లవ్లీ హ్యూమన్ బీయింగ్. అతనిలో వయసును మించిన మెచ్యూరిటీ, జ్ఞానం ఉన్నాయి. అమల మాటల్లో ఒక స్టెప్ మదర్‌గా ఆమె గాయం, గిల్ట్, ఇప్పటి అనుబంధం%–% మూడూ కలిసి వినిపించాయి. కానీ ఆమె ఎప్పుడూ చైతన్యను తన కొడుకు అనే అనుకుంది, అతని సక్సెస్‌కు ఎప్పుడూ చప్పట్లు కొట్టింది. చైతన్య-శోభితా పెళ్లి తర్వాత కూడా ఈ బంధం మరింత దగ్గరయిందని కనిపిస్తోంది.

# 12వ వారం హైడ్రామా కెప్టెన్సీ టాస్క్‌లో తీవ్ర ఘర్షణలు భావోద్వేగాలు



బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్ 12వ వారం ముగింపు దశకు చేరుకుంది. ఓవైపు ఈ వారం ఎలిమినేషన్‌పై ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తి నెలకొనగా, మరోవైపు కెప్టెన్సీ కోసం హౌజ్‌మేట్స్ మధ్య జోరుగా పోరు సాగుతోంది. కెప్టెన్ పదవి కోసం ఇమ్మాన్యుయెల్, సంజనా, దివ్య, రీతూ, కళ్యాణ్, డీమాన్ పవన్ పోటీలో నిలిచారు. టాస్క్ ప్రారంభమైన వెంటనే హౌజ్‌మేట్స్ మధ్య పలు విభేదాలు చోటు చేసుకున్నాయి. సంజనా%–%రీతూ, రీతూ%–%దివ్య మధ్య తీవ్ర వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. తనను టాస్క్ నుంచి తప్పించిన రీతూకు సంజనా కౌంటర్ ఇస్తూ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు హౌజ్ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి.మరోవైపు పవన్ తనను పోటీ నుంచి బయటకు నెట్టాడని భావించిన ఇమ్మాన్యుయెల్ ఫైర్ అయ్యాడు. ఈ వారం టాస్క్ హౌజ్‌లో భావోద్వేగాలు, గందరగోళాలు, హీట్ లెవెల్స్ అన్నీ పీక్స్‌లో కనిపించాయి. చివరకు కెప్టెన్సీ రేసులో డీమాన్ పవన్, కళ్యాణ్ మాత్రమే మిగిలారు. వీరిద్దరికీ "రోడ్డు నిర్మాణం" టాస్క్ ఇచ్చారు. కంకర, ఇసుకతో గుంతలు పూడ్చే ఈ కఠినమైన టాస్క్‌లో పవన్ తీవ్రంగా అలసిపోయాడు. ఇసుక మోయడంలో ఒత్తిడి పెరగడంతో పవన్‌కు వెన్నునొప్పి తీవ్రంగా పెరిగి టాస్క్‌ను పూర్తిచేయలేని స్థితికి చేరుకున్నాడు. పవన్ అలా బాధపడుతుండడం చూసి రీతూ చౌదరీ భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకుంది. పవన్ కోలుకోవాలని దేవుడిని ప్రార్థించడం, అతనిపై చూపిన ఆందోళన సోషల్ మీడియాలో కూడా చర్చగా మారింది. ఇది ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది.ఇక పవన్, రీతుల రిలేషన్‌పై సంజనా చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే, పవన్‌పై రీతూ చూపుతున్న కేర్ హౌజ్‌లో ఆమెను హైలైట్‌గా మార్చింది. ఒకవైపు విమర్శలు ఎదుర్కొంటూనే మరోవైపు తన ఆటతో, భావోద్వేగాలతో రీతూ ప్రేక్షకుల మద్దతు పొందుతోంది. క్రమంగా స్ట్రాంగ్ కంటెస్టెంట్‌గా ఎదుగుతోందని పలువురు భావిస్తున్నారు. ప్రస్తుతం హౌజ్‌లో తనూజ, కళ్యాణ్, డీమాన్ పవన్, ఇమ్మాన్యుయెల్, రీతూ చౌదరీ, సంజనా, భరణి, సుమన్ శెట్టి, దివ్య ఉన్నారు. వీరిలో రీతూ తప్ప మిగిలిన వారందరూ నామినేషన్‌లో ఉన్నారు. ఈ వారం డబుల్ ఎలిమినేషన్ ఉండే అవకాశం ఉందని సమాచారం. దివ్య ఎలిమినేట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సీజన్ 9లో 12వ వారం పూర్తవుతున్న ఈ సమయంలో బిగ్ బాస్ హౌజ్‌లో గేమ్, భావోద్వేగాలు, వ్యూహాలు మరింత ఆసక్తికరంగా మారాయి

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794